
## గ్రామ పంచాయతీ
# ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి..



16లో

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 21 నవంబర్ 2025 | 16 పేజీలు


# అరణ్యరోధన



నేటితో ముగిసిన హిడ్మా ఉద్యమ ప్రస్థానం..

2లో

- పువ్వర్తికి చేరుకున్న హిడ్మా రాజే (రాజక్క) మృతదేహాలు
- కడసారి చూసేందుకు కదిలివచ్చిన ఆదివాసి దండు
- మిన్నంటిన ఆర్తనాధాలు అడుగడుగునా భద్రతా బలగాల ఆంక్షలు
- రహదారులపై చెక్ పోస్టులు నిలిచిపోయిన సెల్ సేవలు
- కుటుంబ సభ్యులు సమక్షంలో అంత్యక్రియలు
- మూగబోయిన దండకారణ్యం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: మావోయిస్టు ఉద్యమ శిఖరం ఆదివాసిల ముద్దుబిడ్డ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మోస్టు వాంటెడ్ నేత మడివి హిడ్మా ( సంతోష్ ) భార్య రాజే( రాజక్క)తో పాటు మరో ఆరుగురు సభ్యులు మంగళవారం మారేడుమిల్లి అటవి ప్రాంతంలో మంగళవారం జరిగిన ఎన్ కౌంటర్లో మృతిచెందిన విషయం తెలిసిందే. రంపచోడవరం ప్రభుత్వ వైద్యశాలలో మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం రాత్రి 11 గంటలకు కుటుంబ సభ్యులకు అప్పగించారు. హిడ్మా మృతదేహం స్వగ్రామం అయిన పువ్వర్తి గురువారం ఉదయానికి చేరుకుంది. హిడ్మా మృతదేహం స్వగ్రానికి వచ్చిందని తెలుసుకున్న బంధుమిత్రులు సమీప గ్రామాల ఆదివాసీలు పెద్ద ఎత్తున పువ్వర్తికి చేరుకొని హిడ్మా రాజే (భార్య భర్తల) మృతదేహాలను చూసి బోరున విలపించారు.

2లో



# చదువు కష్టాలు..!

- చిన్నారులకు నిత్యం అవస్థలు..
- వాగు దాటితేనే విద్య నిత్యం
- వాగు నీటిని దాటి పాఠశాలకు
- ఏడాదిగా చిన్నారుల ఇక్కట్లు పట్టని పాలకులు
- వెంకట్రావుపేట కొండాపూర్ విద్యార్థుల తంటాలు

2లో

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: ప్రత్యేక తెలంగాణ సాధించుకుంటే నాణ్యమైన, ఉచిత విద్య, ఉద్యోగాలు వస్తాయని, బతుకులు మారుతయానే ఆశలన్నీ ఆడియాశాలాయ్యాయి. ఉన్న బతుకులు మారకపోగా, మరింత దినస్థితికి చేరుకున్నాయి. నాణ్యమైన చదువు కోసం పైసల్ పెట్టుకున్నా దొరకలేని పరిస్థితికి చేరుకుంది. దానికి ఉదాహరణగా నిత్యం చదువుకునేందుకు చిన్నారులు వాగు, నీళ్లు దాటి చదువు కునేందుకు వెళ్లే పరిస్థితి దాపురించింది.




## పంచాయతీ పోరుకు
# సై..!

మరో 10 రోజుల్లో నోటిఫికేషన్? సర్కార్ వేగ వంతమైన ప్రణాళికలు..

2లో

కోనరావుపేట ప్రభాతవార్త : స్థానిక సంస్థల ఎన్నికలపై నెలల తరబడి కొనసాగుతున్న ఉత్కంఠ తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపుతో వచ్చిన జోష్ కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బీసీలకు పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ డిసెంబర్లో గ్రామ పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించడంతో... ఎన్నికల ప్రక్రియ వేగవంతమయ్యే పరిస్థితి ఏర్పడింది. మరో వారం లేదా పది రోజుల్లో పంచాయతీ నోటిఫికేషన్ విడుదల ఆ య్యే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. డిసెంబర్ 15 లోపు మొత్తం ఎన్నికల ప్రక్రియ పూర్తిచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వం ఇప్పటికే డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించింది.

## సజావుగా పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని..
- పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం
- ఎన్నికల సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



2లో

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఓటర్ జాబితా తయారీ పై రాష్ట్ర ఎన్ని కల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని జిల్లా కలెక్టర్‌లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.




# గ్రామపంచాయతీ పోరుకు సై..!

**మరో 10 రోజుల్లో నోటిఫికేషన్?**

**సర్కార్ వేగవంతమైన ప్రణాళికలు..**

**కోనరావుపేట ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికలపై నెలల తరబడి కొనసాగుతున్న ఉత్కంఠ తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపుతో వచ్చిన జోష్ కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బీసీలకు పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ డిసెంబర్లో గ్రామ పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించడంతో... ఎన్నికల ప్రక్రియ వేగవంతమయ్యే పరిస్థితి ఏర్పడింది. మరో వారం లేదా పది రోజుల్లో పంచాయతీ నోటిఫికేషన్ విడుదల ఆ య్యే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. డిసెంబర్ 15 లోపు మొత్తం ఎన్నికల ప్రక్రియ పూర్తిచేయాలని ప్రభుత్వం లక్ష ్యంగా పెట్టుకుంది. ప్రభుత్వం ఇప్పటికే డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్స వాలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ కార్యక్రమాల అనంతరం వెంటనే పంచాయతీ ఎని ఎన్నికలు జరపాలని కేబినెట్ తేల్చింది. మార్చి 31లోపు ఎన్నికలు పూర్తికాకపోతే గ్రామాలకు రావాల్సిన రూ.3 వేల కోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులు కోల్పోయే ప్రమాదాన్ని కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం, కోర్టుల్లో పెండింగ్లో ఉన్న 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశం త్వరలో పరిష్కారం కానట్టుగా కనిపించడంతో ఇక ఆలస్యం చేస్తే నష్టమనే భావనతో కేబినెట్ అత్యవసర చర్యలకు దిగింది. ఇదిలా ఉండగా, పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితమైనప్పటికీ, పార్టీ పరంగా బీసీలకు 42 శాతం అవకాశాలు, అవసరమైతే.60 శాతం వరకూ ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి నేతలకు స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అమల్లో ఉన్న 23 శాతం రిజర్వేషన్ల స్థానంలో, మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి లోపే ఉండేలా గ్రామాల వారీగా పునర్విభజించేందుకు ప్రత్యేక కమిషనన్ను ప్రభుత్వం నియమించనుంది. ఈ ప్రక్రియకు వారం రోజులు పట్టే అవకాశం ఉన్నందున, కమిషన్ నివేదిక అందిన వెంటనే రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆర్థిక సంవత్స రం ముగిసేలోపు ఎన్నికలు పూర్తి చేయకపోతే గ్రామీణ సంస్థలకు కేటాయించాల్సి న రూ.3,000 కోట్ల ఆర్థిక సంఘ నిధులు కోల్పోయే ప్రమాదం ఉందన్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ వేగవంతమైన నిర్ణయం తీసుకుంది.

**సుప్రీం, హైకోర్టు మార్గదర్శకాలతో..**

రిజర్వేషన్లలో 50శాతం పరిమితిని దాటకూడదన్న హైకోర్టు, సుప్రీంకోర్టు సూచనల నేపథ్యంగా ప్రత్యేక కమిషన్ని రిజర్వేషన్ల ఖరారుకు బాధ్యుల్ని చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 24న హైకోర్టు పరిశీలన అనంతరం వచ్చే క్యాబినెట్ సమావేశంలో మరిన్ని నిర్ణయాలు తీసుకోనే అవకాశం ఉంది.ఇక రాజన్న సిరిసిల్ల జిల్లా ఎన్నికల కమిషన్ ఇప్పటికే పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసింది. గ్రామపంచాయతీలు,260 2268వార్డులు ఉన్నాయి. వీటికి సంబంధించి పోలింగ్ కేంద్రాలు ఖరారు చేశారు. జిల్లాలో 353351 మంది ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 170772. స్త్రీలు 182559ఉన్నారు. హైకోర్టు సెప్టెంబర్ చివరినాటికి ఎన్నికలు పూర్తిచేయాలని ఆదేశించినా.. బీసీ రిజర్వేషన్ల అంశంపై స్పష్టత రాకపోవడంతో ప్రభుత్వం జాప్యం చేసింది. ఇదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాయిదాపై విమర్శలు ఎదుర్కొంది.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలతో ఉత్తేజం పెరిగిన కాంగ్రెస్ ఇప్పుడు గ్రామీణ స్థాయిలో పార్టీ పునాది బలపరచేందుకు పంచాయతీ ఎన్నికలను అత్యంత కీలకంగా చూస్తోంది. ప్రజల్లో సన్నబియ్యం పంపిణీతో వచ్చిన మైలేజీ ఉన్నప్పటికీ, యూరియా కొరత, ఇందిరమ్మ ఇండ్లు, చిరుద్యోగుల వేతనాలు, ఆరు గ్యారెంటీల అమలు లోపం వంటి అంశాల వల్ల ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుందనే అంచనాల నడుమ ఈ ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో ఎన్నికల కమిషన్ సిద్ధమై ఉండటం, ప్రభుత్వం వేగవంతమైన చర్యలకు దిగి నోటిఫికేషన్ విడుదల చేస్తుందనే ప్రచారం గ్రామీణ రాజకీయాల్లో వేడి పెంచింది.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆశావహులు, నేతలు, కార్యకర్తలు అత్యంత ఉత్కంఠతో నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. నోటిఫికేషన్ వెలువడిన వెంటనే జిల్లా వ్యాప్తంగా రాజకీయ కదలికలు వేగవంతం కావడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.



# అరణ్య రోధన

**పువ్వర్తికి చేరుకున్న హిడ్మా రాజే (రాజక్క) మృతదేహాలు**

**కడసారి చూసేందుకు కదిలివచ్చని ఆదివాసి దండు**

**మిన్నింటిన ఆర్తనాధాలు అడుగడుగునా భద్రతా బలగాల ఆంక్షలు**

**ప్రధాన రహదారులపై చెక్ పోస్టులు నిలిచిపోయిన సెల్ సేవలు**

**కుటుంబ సభ్యులు బంధుమిత్రుల సమక్షంలో అంత్యక్రియలు**

**మూగబోయిన దండకారణ్యం**

**నేటితో ముగిసిన హిడ్మా ఉద్యమ ప్రస్థానం..**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**
మావోయిస్టు ఉద్యమ శిఖరం ఆదివాసిల ముద్దుబిడ్డ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మోస్టు వాటెండ్ నేత మడివి హిడ్మా ( సంతోష్ ) భార్య రాజే ( రాజక్క)తో పాటు మరో ఆరుగురు సభ్యులు మంగళవారం మారేడుమిల్లి అటవి ప్రాంతంలో మంగళవారం జరిగిన ఎన్ కౌంటర్లో మృతిచెందిన విషయం తెలిసిందే. రంపచోడవరం ప్రభుత్వ వైద్యశాలలో మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం రాత్రి 11 గంటలకు కుటుంబ సభ్యులకు అప్పగించారు. హిడ్మా మృతదేహం స్వగ్రామం అయిన పువ్వర్తి గురువారం ఉదయానికి చేరుకుంది. హిడ్మా మృతదేహం స్వగ్రానికి వచ్చిందని తెలుసుకున్న బంధుమిత్రులు సమీప గ్రామాల ఆదివాసీలు పెద్ద ఎత్తున పువ్వర్తికి చేరుకొని హిడ్మా రాజే (బార్య భర్తల) మృతదేహాలను చూసి బోరున విలపించారు. ఉద్యమ బాట పట్టి 30 ఏళ్ల తర్వాత శవమై ఇంటికి తిరిగి వచ్చిన కొడుకు మృతదేహన్ని చూసి ఆ ముసలి తల్లి బోరున విలపిస్తున్న తీరుతో అందరూ కన్నీటి పర్యాంతం అయ్యారు.ఇంటికి రా కొడుగా కలిసి బ్రతుకు దాం అంటే ఇలా శవమై తిరిగి వస్తావా అని బాషలో పిలపిస్తుండటం చూసిన బందువులు మరింత రోధనకు గురైయ్యారు పుర్వర్తిలో ఉన్న ఏడు గుంపుల ప్రజలు చిన్ననాటి సహచరుల కుటుంబ సభ్యుల ఆర్తనాధాల మధ్యలో హిడ్మా రాజే మృతదేహాలకు ఆదివాసీల సాంప్ర దాయ ప్రకారం అంత్యక్రియలు లాంఛనంగా పూర్తిచేసారు.

**అడుగడునా ఆంక్షలు**

హిడ్మాను కడసారి చూసేందుకు బయలుదేరిన ఆదివాసీలకు అడుగడుగునా భద్రతా బలగాలు ఆంక్షలు విదించారు.పువ్వర్తి గ్రామానికి వెళ్లే రహదాలను దిగ్బంధనం చేసి అటుగా ఎవ్వరినీ వెళ్లనీయకుండా అడ్డుకున్నారు.హిడ్మాను చూసేం దుకు అధిక సంఖ్యలో ప్రజలు వస్తే భద్రతకు విఘాగం కలుగుతుం దని బావించిన పోలీస్ ఉన్నతాధికారుల అనుమతి నిరాకరించారు. మీడియాను సైతం అక్కడకు పంపేందుకు నిరాకరించారు.ముందస్తుగా వెళ్లిన వారికి అడ్డంకులు లేకున్నా తర్వాత ఎవ్వరినీ అనుమతించలేదు.

**మూగబోయిన సెల్ సేవలు**

భద్రతా కారణాల రిత్యా దండకారణ్యంలో ఉన్న సెల్ సిగ్నల్స్ ను ముందస్తుగానే నిలిపివేసారు.ఎవ్వరి సెల్ ఫోన్స్ పనిచేయకుండా జామర్లు ఏర్పాటు చేసినట్లు తెలిసింది.

**అస్తమించిన ఎర్ర సూరీడు**

పచ్చని అడవిలో ఆకాశం ఎత్తుకు ఎదిగి న నిండైన చెట్ల మధ్యలో అక్కడ వెసిన చిన్న గుడిసిలు.ఆ గుడారాలు లాంటి గుడిసెల్లో అభంశుభం తెలియని ఆదివాసీలు కలుషితం లేని వాతావరణంలో నిహిస్తున్న మురియా ఆదివాసీ జాతికి చెందిన మడివి హిడ్మా మాంజుకి సరిగ్గా 43ఏళ్ల క్రితం జన్మించాడు.మడివి దేవా ఆలియాస్ (హిడ్మా) సంతోష్ చిన్నతనం నుండి చలాకీతనంగా ఉంటు అందరితో కలుపుగోలుగా తిరిగిన యువకుడు ఏడవ తరగతి చదివే సమయంలో సెలవలకు అప్పుడప్పుడూ ఇంటికి వచ్చిన క్రమంలో గ్రామంలోకి వచ్చే నక్సల్స్ పాటలకు డాన్స్ లకు ఆకర్షితడై అతి పిన్న వయస్సులోనే ఉద్యమ బాట పట్టాడు.తెలివైన వ్యక్తి కావడంతో ఉద్యమంలో ఉంటాగా హిందీ ఇంగ్లీస్ బాషలపై పట్టు సాదించడంతో పాటు ఆయుధాల తయారీలోను తర్ఫదు పొందాడు. మావో ఉద్యమంలో అతి ముఖ్యమైన పిఎల్ జి ఏ 1వ బెటాలియన్ కి చీఫ్ వ్యవహరించి ఎన్నో ఎన్ కౌంటర్లలో భద్రతా బలగాలను హతమర్చి సంచలనం కలిగించాడు. అతి చిన్న వయస్సులోనూ మావోయిస్టు కేంద్రకమిటి స్థాయికి ఎదిగి ఆదివాసీ జాతి వేగుచుక్కగా వెలుగొందాడు.30 ఏండ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొని కేంద్ర మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలకు మోస్టు వాండెట్ గా మారి ఆపరేషన్ కాగార్ ను సమర్ధవంతంగా ఎదుర్కొని కేంద్ర నిఘా వర్గాల కన్నుకప్పు దండకారణ్యంలో కలియ తిరిగిన ఎర్ర సూర్యుడు కొన్నాళ్లు భద్రంగా ఉందామని ఇన్నాళ్లు కడుపున పెట్టుకొని కంటికి రెప్పలా కాపాడిన దండకారణ్యాన్ని వీడిన కొద్దిరోజులకే ద్రోహులు..? ఇచ్చిన సమాచారంతో ఆంద్ర ఒరిస్సా బోర్డర్ ( ఏవోబి )లో మారేడుమిల్లి టైగర్ జోన్ అటవి ప్రాంతంలో కురిసిన తుపాకీ గుళ్లకు అమరుడైన మడివి హిడ్మా ఎర్ర చరిత్ర నేటితో పరిసమాప్తం...కాగా హిడ్మా ఎన్ కౌంటర్ వెనుక నేటికి అనేక సందేహాలు వ్యక్తం అవ్వడం గమనార్హం...



# చదువు కష్టాలు..!

**చిన్నారులకు నిత్యం అవస్థలు.. వాగు దాటితేనే విద్య నిత్యం**

**వాగు నీటిని దాటి పాఠశాలకు**

**ఏడాదిగా చిన్నారుల ఇక్కట్లు పట్టని పాలకులు, అధికారులు**

**వెంకట్రావుపేట కొండాపూర్ విద్యార్థుల తంటాలు**

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ సాధించుకుంటే నాణ్యమైన, ఉచిత విద్య, ఉద్యోగాలు వస్తాయని, బతుకులు మారుత యానే ఆశలన్నీ ఆడియాశాలాయ్యాయి. ఉన్న బతుకులు మారకపోగా, మరింత దినస్థితికి చేరుకున్నాయి. నాణ్యమైన చదువు కోసం పైసల్ పెట్టుకున్నా దొరకలేని పరిస్థితికి చేరుకుంది. దానికి ఉదాహరణగా నిత్యం చదువుకునేందుకు చిన్నారులు వాగు, నీళ్ల దాటి చదువు కునేందుకు వెళ్లే పరిస్థితి దాపురించింది. మండలంలోని వెంకట్రావుపేట, కొండాపూర్ గ్రామాలకు చెందిన విద్యార్థులు మూలవాగు దాటి బావుసాయిపేట కు వెళ్ళి చదువు కుంటున్నారు. వరద ఉధృతికి ఏళ్ల క్రితం కొట్టుకుపోయిన వంతెన నిర్మాణం చేపట్టెందుకు పాలకులు, అధికారులు పట్టించుకున్నా పాపానపోవడం లేదు. ఉన్న ఊళ్ళో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నప్పటికీ, వాగులు, వంతెనలు దాటి చిన్నారులు చదువుకుంటున్నారు. నిత్యం వెంకట్రావుపేట మూలవాగు లో కూలిన వంతెనను దాటుకుంటూ సుమారు 20 మంది చిన్నారులు ప్రైవేట్ పాఠశాలకు వెళుతున్నారు. సర్కార్, ప్రైవేట్ పాఠశాలలు ఏదైనా చదువు ఎక్కటే కాదా. అందుకే చిన్నారులు నిత్యం వాగు దాటి వెళ్ళుతుండగా, తాము కష్టపడ్డదే కాకుండా పిల్లలు కూడా కష్టపడే పరిస్థితి వచ్చిందని, చిన్నారుల కష్టం చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏళ్ళు గడుస్తున్న మూలవాగు పై కొట్టుకు పోయిన వంతెన నిర్మించకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారని, చిన్నారుల చదువు కోసం పడే కష్టం కనిపించడం లేదా అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సజావుగా పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని..**

**విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం**

**పంచాయతీ ఎన్నికల సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అవసర మైన ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఓటర్ జాబితా తయారీ పై రాష్ట్ర ఎన్ని కల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి కరుణాకర్తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూలి గ్రామ పంచాయతీ ఎన్నికలు తొందరలో నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించిందని, సజావుగా ఎన్నికల జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. 3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహించాలనుకుంటే, ప్రతి ఫేజ్లో ఏ మండలాల్లో ఎన్నికలు జరగాలో జిల్లా వారీగా ప్రణాళిక అందించాలని అన్నారు. పాత పద్ధతిలో రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుందని అన్నారు. సెప్టెంబర్ 2న విడుదల చేసిన పంచా యతీ తుది ఓటర్ జాబితా సంబంధించి ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించి నవంబర్ 22 లోపు పరిష్కరించాలని అన్నారు. నవంబర్ 23న ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఫోటోలతో కూడిన ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి కావాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుద్కలెన తర్వాత ఎంసిసి నిబంధనలు తప్పని సరిగా అనుసరించలని అన్నారు. ఎంసిసి ఉల్లంఘన పై వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఏసిపి లు రమేష్, కృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు

**- భద్రతను మరింత బలోపేతం చేసేందుకే సిసి కెమరాల ఏర్పాట్లు**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. గురువారం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న వారికి వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. ఆలయ ఈవో ఎల్ రమాదేవి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదం అందజేశారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన 35 సిసి కెమరాలు, 15 హ్యాండ్ మెటల్ డిటెక్టర్లు, 5 డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లను ప్రభుత్వ విప్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భద్రతను మరింత బలోపేతం చేసేందుకే ఈ ఏర్పాట్లు చేసినట్లు ప్రభుత్వ



విప్ తెలిపారు. అనంతరం భక్తులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్, ఆలయ ఈఈ రాజేష్, డిఈ రఘునందన్, ఏఈ మైపాల్ రెడ్డి, ఏఈ రామకృష్ణ రావు, ఆలయ ఏఈఓలు బ్రహ్మాంగారి శ్రీనివాస్, విజయ కుమారి, జి.అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, శ్రీకాంతాచార్యులు, ఇతర ఆలయ ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ బోర్డు నిలిచిపోవడంతో పారిశ్రామిక అశాంతి

## తుమ్మల రాజారెడ్డి

గోదావరిఖని, ప్రభాత వార్త:

సింగరేణిలో మెడికల్ బోర్డు నిలిచిపోవడంతో పారిశ్రామిక అశాంతి నెలకొన్నదని సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి ఆరోపించారు. ప్రెస్‌క్లబ్‌లో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గుర్తింపు సంఘం అలసత్వం వల్ల యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందన్నారు.మెడికల్ బోర్డు సమావేశాలు రెండు సంవత్సరాలుగా నిర్వహించకపోవడం వల్ల అనారోగ్య బాధిత కార్మికులు జీతం లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రిటైర్మెంట్ సమీపించిన వారిని కూడా ఇప్పటివరకు పిలవకపోవడం కారణంగా వారు మానసికంగా కుంగిపోతున్నారని విమర్శించారు. డ్యూటీలలో హాజరు తక్కువగా ఉన్నారంటూ భార్యా పిల్లలతో కలిసి కౌన్సిలింగ్‌కు పిలవడం వల్ల మరింత ఒత్తిడి వస్తోందన్నారు.150 మస్టర్ల నిబంధన తొలగించకపోవడం, గరం కోట్ల పంపిణీ చేయకపోవడం, సిహెచ్‌పిలో దుమ్ము నియంత్రణ



చర్యలు తీసుకోకపోవడం వంటివి కార్మికుల్లో అసంతృప్తిని పెంచుతున్నాయని అన్నారు. ప్రభుత్వాల చేతిలో యాజమాన్యం కీలుబొమ్మలా మారకుండా పరిశ్రమల నిబంధనలకు అనుగుణంగా తక్షణం మెడికల్ బోర్డు సమావేశాలు పునరుద్ధరించాలని తుమ్మల డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మేదరి సారయ్య, సాంబారు వెంకటస్వామి, ఆర్జీవన్ యూనియన్ అధ్యక్షుడు ఆరేపల్లి రాజమోళి, మామిడాల శ్రీహరి, జంగపల్లి మల్లేష్, కస్తూరి చంద్రశేఖర్, పెరుకా సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఐఓసి బంక్ వద్ద రోడ్డు ప్రమాదం

## లారీ ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలు

గోదావరి ఖని, ప్రభాత వార్త:





నగర పరిధిలోని ఐఓసి బంక్ సమీపంలో గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులను వేగంగా వచ్చిన లారీ( నం. ఏపీ 03 టీసీ 4419)ఢీకొట్టింది. ఈ ఘటనలో యువకులు తీవ్రంగా గాయపడి నేలపై పడిపోయారు. అక్కడి వాహనదారులు వెంటనే 100కు సమాచారం ఇచ్చి, గాయపడిన వారిని సిమ్స్ ఆసుపత్రికి తరలించారు.సాక్షుల సమాచారం మేరకు లారీ నిరక్ష్యంగా నడిపినట్లుగా తెలుస్తోంది. ప్రమాదం జరిగిన తరువాత లారీ డ్రైవర్, యజమాని స్థానికులతో దురుసుగా ప్రవర్తించినట్లు తెలుస్తోంది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# వ్యక్తి మిస్సింగ్‌పై కేసు నమోదు

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలం నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీకి చెందిన భోగ మధుసూదన్ (48) అనే వ్యక్తి ఈనెల 8న ఉదయం జగిత్యాల లోని ఓ రైస్ మిల్లు లో డ్యూటీకి వెళ్తున్నారని చెప్పి ఇంట్లో నుండి వెళ్లి తిరిగి రాలేదని, అతని గురించి ఎంత వెతికినా ఆచూకీ లభించలేదని, అతని భార్య భోగ సరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు,

# చికిత్సపొందుతూ హెడ్ కానిస్టేబుల్ మృతి

కోనరావుపేట ప్రభాతవార్త:



ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఓ హెడ్ కానిస్టేబుల్ మృతిచెందాడు. కోనరావుపేట పోలీస్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ పనిచేస్తున్న సుంకపాక పరమేశ్వర్(55) గత మూడు నెలలుగా కిడ్నీలకు సంబందించిన వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ యశోధ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గత కొన్ని రోజులుగా వ్యాధి ముదరడంతో వెంటిలేటర్పై చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. పరమేశ్వర్ స్వగ్రామమైన తిమ్మాపూర్ మండలం ఇందిరానగర్ నిర్వహించిన అంత్యక్రియలకు సీఐ వెంకటేశ్వర్లు కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి, సిబ్బంది హాజరయ్యారు. మృతునికి భార్య వనజ కుమారుడు కూతురు ఉన్నారు.

# పోరుమల్ల గ్రామంలో యువకుడు ఆత్మహత్య

మేడిపల్లి, ప్రభాతవార్త :



మేడిపల్లి మండలంలోని పోరుమల్ల గ్రామానికి చెందిన చిట్యాల రోహిత్ అన యువకుడు గురువారం గ్రామ శివారులోని చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్తులు వివరాల ప్రకారం రోహిత్ హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తూ వచ్చిన ఒత్తిడులు ఆయన మనస్తాపానికి కారణమై ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రోహిత్ మృతికి కారణాలు ఇంకా తెలియ రాలేదు. రోహిత్ మృతితో గ్రామంలో విషాయ ఛాయలు అలుముకున్నాయి. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్టు ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# ప్రభుత్వాన్ని మోసం చేసిన రైస్ మిల్లు యజమాని అరెస్ట్

మంథని ప్రభాతవార్త:



సివిల్ సప్లై కార్పొరేషన్ వారికి ఇబ్బంది ప్రకారం ఇవ్వాల్సిన బియ్యాన్ని ఇవ్వకుండా పక్కదారి పట్టించి ప్రభుత్వానికి. రూ. 12.37కోట్ల మోసం చేసిన కేసు లో గద్దలపల్లి గ్రామంలోనీ శ్రీ లక్ష్మీప్రసన్న రైస్ మిల్లు యజమాని బైర్నేని వరప్రసాదరావు ను గురువారం అరెస్టు చేసినట్లు రాజు తెలిపారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయిమంథని మండలం గద్దలపల్లి గ్రామంలో గల శ్రీ లక్ష్మి ప్రసన్న ఇండస్ట్రీస్ యొక్క పార్ట్నర్స్ అయిన బైర్నేని ప్రసాద్ రావు, తాటిపల్లి శ్రీనివాస్ సివిల్ సప్లై కార్పొరేషన్ వారితో చేసుకున్న ఒప్పందం ప్రకారం 202324 సంవత్సరానికి సంబంధించి ఖరీఫ్ సీజన్ కు గాను కొనుగోలు చేసిన వడ్లను శ్రీ లక్ష్మీ ప్రసన్న రైస్ మిల్లుకు 38,489 క్వింటాళ్లు ఇస్తే అందుకుగాను శ్రీలక్ష్మి ప్రసన్న ఇండస్ట్రీస్ సివిల్ సప్లై కార్పొరేషన్ వారికి 25680.43 క్వింటాళ్ల బియ్యం ను అప్పగించాల్సి ఉంది. కానీ వారు చేసుకున్న అగ్రిమెంట్ దుర్వినియోగం చేసి సివిల్ సప్లై కార్పొరేషన్ వారికి బియ్యం ఇవ్వకుండా రూ.12 కోట్ల 37 లక్షల 8 వేల 59 రూపాయలు మోసం చేశారని సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ ముప్పిడి శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐపిసి పలు సెక్షన్ల కింద మంథని పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు అని తెలిపారు. ఇట్టి కేసులో ఏ 2 అయిన తాటిపెల్లి శ్రీనివాసు ను గతంలో అరెస్టు చేయగా, ప్రస్తుతం బైర్నేని ప్రసాద్ రావును అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి మానేరు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ముత్తారం ఎస్ఐ ఎన్. రవికుమార్ తెలిపారు. గురువారం ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇసుక రలిస్తున్న ట్రాక్టర్ కనిపించడంతో పట్టుకొని విచారించగా, అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. దీంతో ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామని అన్నారు. మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# బైకు అదుపుతప్పి మురికి కాలువలో పడి యువకుడి మృతి

వేములవాడ టౌన్, ప్రభాతవా



మున్సిపల్ అధికారుల నిరక్ష్యంతో పాటు, ప్రమాదం జరుగుతున్న సమయంలో ఓ వ్యక్తి అటుగా వెళుతున్న చూసి చూడనట్లు వ్యవహరిం చడంతో ఓ యువకుని ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో దినసరి కార్మికునిగా పనిచేస్తున్న వేములవాడ పట్టణానికి చెందిన గోవింద్ అభినవ్ అనే యువకుడు బుధవారం మృతి చెందాడు. రెండవ బైపాస్ రహదారి బ్రిడ్జి వైపు నుంచి బైకుపై వస్తున్న ఓ వ్యక్తి సుభాష్ నగర్ వైపుకు వెళ్లేందుకు రోడ్డు మలుపు తిరుగుతుండగా, ఎదురుగా వస్తున్న బైక్ ను తప్పించబోయి అదుపుతప్పి బైక్ తోపాటు అభినవ్ డ్రైనేజీలో పడి మృతి చెందాడు. బైక్ డ్రైనేజీలో పడిన విషయం చూసి కూడా ఆ వ్యక్తి ఆగకుండా తన బైక్ పై వెళ్లిపోయినట్లు సీసీ కెమెరాలలో రికార్డయింది.ఆ వ్యక్తి ఆగి ఉంటే అభినవ్ ప్రాణాలు దక్కేవేమో అని పలువురు చర్చించుకుంటున్నారు. అలాగే మురికి కాలువపై స్లాబ్ వేసి ఉంటే కూడా ప్రమాదం తప్పేదని ప్రజలు అంటున్నారు.బద్ది పోచమ్మ ఆలయంలో దినసరి కార్మికుడిగా కొంతకాలంగా పనిచేస్తూ ఇటీవలే రాజన్న ఆలయంలోని ఆలయ గోదాం నుండి సరుకులను సదరు విభాగం పర్యవేక్షకుడి వాహనంలోకి తరలించింది ఈ మృతుడే.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం కోసం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల అందజేత

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలోని సినారె భవన్లో గురువారం కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల మండలానికి సంబంధించిన 40 ఇందిరమ్మ ఇండ్లను ఇందిరమ్మ ఇండ్ల కమిటీల ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయని, నిర్మాణాలు త్వరగా చేపట్టాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతంలో కోరుట్ల పట్టణానికి 500 ఇండ్లు కోరుట్ల మండలానికి 502 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గతంలో ఇంటి నిర్మాణాలు చేపట్టుకోవడానికి ఎవరు ముందుకు వచ్చేవారు కారని ఇప్పుడు ఇంటి నిర్మాణాలు చేపట్టుకున్న వారి ఖాతాలో డబ్బులు జమవడంతో ప్రతి ఒక్కరు ముందుకు వస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో కేవలం బిఆర్ఎస్ పార్టీ వారికే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేశారని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేస్తున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కోరుట్ల నియోజకవర్గానికి కేవలం 600 డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరు చేశారని, కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కోరుట్ల నియోజకవర్గానికి ఇప్పటికే 3500 ఇందిరమ్మ ఇండ్ల ప్రొస్టింగ్ పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. గతంలో స్వర్గీయ



మాజీమంత్రి జువ్వాడ రత్నాకర్ రావు కోరుట్ల పట్టణంలో సుమారు 4500 ఇందిరమ్మ ఇండ్లను అందజేసిన విషయాన్ని జువ్వాడి నర్సింగరావు గుర్తు చేశారు. గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదని మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరుగుతుందని, ప్రొసిడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి, వాసిద్, లింబాద్రి, శంకర్ గౌడ్, నర్సయ్య, నవీన్ రెడ్డి, రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల వార్త

## ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలంలోని మాదా పూర్ గ్రామం లో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ, సహకార శాఖ సహకారంతో రైతులకు ఆయిల్ పామ్ సాగు పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన విస్తీరణ అధికారి అన్వేష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని దీనికి గాను ప్రభుత్వం పెద్దఎత్తున సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సాహకాలు ఇస్తుందని, ఒక ఆయిల్ పామ్ మొక్క ఖరీదు 213 రూపాయలు ఉంటుందని సబ్సిడీ పోను రైతులు 20 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందని ఈ అవకాశాన్ని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయిల్ పామ్ పెట్టిన రైతులకు పెట్టుబడి సహాయం కింద ఎకరానికి 4200 / చొప్పున 4 సంవత్సరాల వరకు సబ్సిడీ డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందని అన్నారు, ఈ పంటకి చీడపీడల సమస్య చాలా తక్కువ అని వడగండ్ల వాన కి ఎటూవంటి నష్టం ఉండదని, కోతుల సమస్య కూడా ఈ పంటకు ఉండదని, ఆయిల్ పామ్ లో అంతర పంటలైన కోకో, వక్క వంటి పంటలు పెట్టుకోవడం వలన ఒకే భూమిలో అధిక ఆదాయం పొందవచ్చని రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రాఘవేంద్ర , ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణ్, సీఈఓ రాజేందర్ , రైతులు పాల్గొన్నారు

# ఘనంగా భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



తిరుమల తిరుపతి దేవస్థానం - హిందూ ధర్మ ప్రచార పరిషత్, జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో గీతా జయంతి పురస్కరించుకొని కోరుట్ల వాసవీ కళ్యాణ భవనంలో నిర్వహించిన భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు ఘనక నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత అభివృద్ధి పరిచారు. ఈ పోటీల్లో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు, 10వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులు, అలాగే 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు గల పెద్దలు పాల్గొన్నారు. విద్యార్థులు 14వ అధ్యాయమైన గుణత్రయ విభాగయోగము, 16వ అధ్యాయమైన దైవాసుర సంపద్విభాగయోగము నుండి శ్లోకాలను కంఠస్థం చేసి ప్రవచించారు. పెద్దల విభాగం"నిత్యజీవితంలో భగవద్గీత భావ విశ్లేషణ" అనే అంశంపై పాల్గొన్నారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో బి.వైష్ణవి (విశ్వ శాంతి హైస్కూల్) 138/150 మార్కులతో (ప్రథమ) అత్యుత్తమ ప్రదర్శన చూపగా, వి.ధను శ్రీ విశ్వ శాంతి హై స్కూల్ 136 /150 మార్కులతో ద్వితీయ ,ఎస్. స్నేహిత, జిల్లా పరిషత్ హై స్కూల్, మేడిపల్లి, 135/150 మార్కులతో (తృతీయ) అద్భుత ప్రతిభ కనబరిచారు. అలాగే చిన్న వర్గంలో పి. శైనిత, ప్రథమ , దత్నూర్ మండలం గొల్లపల్లి, 145/150 మార్కులతో ప్రత్యేకంగా మెరిసింది. ఎం. శ్రీ కృతి, విశ్వశాంతి, కోరుట్ల ద్వితీయ, బి .లాస్య, విశ్వశాంతి, కోరుట్ల తృతీయ శ్రేష్ఠ స్థాయిలో కంఠస్థం చేసి ప్రశంసలు పొందారు. పెద్దల విభాగంలో కల్వకుంట్ల నితిన్ కుమార్, ప్రథమ ఆర్. హరికృష్ణ జగిత్యాల ద్వితీయ, జిల్లా రజని తృతీయ బహుమతులు పొంది తమ భావ విశ్లేషణతో అందరినీ ఆకట్టుకుని విజేతలుగా నిలిచారు. అనంతరం మండల విద్యా అధికారి గంగుల నరేశం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్య క్రమంలో న్యాయ నిర్ణేతలు భట్టు హరికృష్ణ, మనోహరాచారి, మర్రి భాస్కర్, ప్రోగ్రాం కన్వీనర్ శ్రీ మంచాల జగన్, టీటీడీ హిందూ ధర్మ ప్రచార పర్మిషన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రామిరెడ్డి కృష్ణమూర్తి, ధర్మాచార్య శ్రీ వీరన్నపాల్గొన్నారు.

## సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కోరుట్ల మండలంలోని మోహన్ రావుపేట గ్రామంలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, గంజాయి నిర్మూలన, మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాలు, నివారణ పై అవగాహన, సీసీ కెమెరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ!!చిరంజీవి మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి!! మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే!! 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని!! గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం!!జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమలో పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో కుంటాల శకుంతల ప్రతాప్ లకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం గురు వారం చేపట్టగా, ఇట్టి గృహప్రవేశ వేడుకలకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు హాజరై ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు ఆడబిడ్డ కానుకగా చీరసారే అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి, నాయకులు గంగాధర్, చింతకుంట సాయిరెడ్డి, సంజీవరెడ్డి, పుల్లారెడ్డి, శ్రీనివాస్,హన్మక్క, పద్మ, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్సు నడపాలంటూ గ్రామస్తుల ధర్నా

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



మండలంలోని కల్లూర్, సర్పరాజ్ పూర్ గ్రామాలకు ఆర్టీసీ బస్సు నడపాలని మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ నాయకుడు వనతడుపుల అంజయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్తగా బస్సు ఉచిత పథకాన్ని ప్రవేశపెట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కల్లూర్, సర్పరాజుపూర్ గ్రామాలకు సౌకర్యం ఇప్పటికీ లేదన్నారు. గత 25 రోజుల నుండి పలుమార్లు డిపో మేనేజర్కు కలిసి వినతి పత్రం సమర్పించినా, స్థానిక ఎమ్మెల్యే సైతం బస్సు నడపాలని చరవానిలో మాట్లాడినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నక్క బుడ్డయ్య, నరేష్, గంగాధర్, మనోజ్, కృష్ణ, సాయి, అజయ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణంలోని బస్టాండ్ రోడ్ లో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఈ రోజు కార్తీక మాస అమావాస్య ను పురస్కరించుకొని మహా రుద్రాభిషేకం, అన్నపూజ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలుఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎం. విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, అర్చకులు ఉన్నదటి శ్రీకాంత్, శ్రీధర్, శ్యాంసుందర్, మాజీ కమిటీ గుంటుక జ్ఞానేశ్వర్, గాండ్లోజి రాజయ్య, అన్నం హరీష్, కైంకర్యం భక్తులు నీలి శ్రీనివాస్, కొమ్ముల జీవన్ రెడ్డి, ముదిగొండ మనోజ్, ముక్క చిన్న ధర్మరాజు, గాండ్లోజి శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

# సింగరేణిలో హాజరు తగ్గుదలపై యాజమాన్యం కఠిన చర్యలు

గోదావరిఖని, ప్రభాత వార్త:
సింగరేణిలో నలభై శాతం మంది కార్మికులు విధులకు హాజరు కాకపోవడంతో బొగ్గు ఉత్పత్తి దెబ్బతింటోందని యాజమాన్యం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో 150 మస్టర్లతో కూడిన సర్క్యులర్‌ను జారీ చేసింది. విధులను రెగ్యులర్‌గా చేస్తున్న వారికి మినహాయింపు ఇవ్వాలని ఈ నెల 10న జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో ఏఐటియుసి సూచించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. గురువారం ఆర్జీ (వన్) ఏరియాలోని జిడికె 2వ ఇంక్లైన్‌లో జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ, "16/20 మస్టర్లు చేయని వారిని కౌన్సిలింగ్‌కు పిలవడంపై కార్మికుల్లో ఆందోళన మొదలైంది. దీనిపై ఏఐటియుసి తీవ్రంగా వ్యతిరేకించడంతో ఆ విధానం రద్దు చేయాలని యాజమాన్యానికి సూచించాం" అని తెలిపారు. సొంతింటి పథకం విషయంలో 2009లోనే యాజమాన్యంతో చర్చించి సర్క్యులర్ తెప్పించామని, కానీ అప్పట్లో కార్మికులు ముందుకు రాకపోవడంతో అది నిలిచిపోయిందని ఆయన గుర్తుచేశారు. అయితే, ఇప్పుడు యాజమాన్యం ఏర్పాటు చేసిన కమిటీ రిపోర్టు ఆధారంగా ఆ పథకం అమలు చేస్తోందని పేర్కొన్నారు. "ఏఐటియుసి చేసిన ప్రయత్నాలను కొందరు కార్మిక సంఘాలు అనవసర విమర్శలతో దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నాయి. దీనివల్ల ఎవరికి ప్రయోజనం ఉండదు" అని అభిప్రాయపడ్డారు. కార్మికులు, వారి



కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించేందుకు హైదరాబాద్‌లో స్వంత కార్పొరేట్ ఆస్పత్రి ఏర్పాటు చేయాలని కూడా డిమాండ్ చేశామని, యాజమాన్యం జనవరిలో ఆ ప్రణాళికను ప్రారంభించే అవకాశం ఉందన్నారు. కార్మికుల ప్రమోషన్లు, ఖాళీ పోస్టుల భర్తీ, విజిలెన్స్ కేసుల పరిష్కారం, డిస్మిస్ అయిన కార్మికులకు ఒక అవకాశం కల్పించడం వంటి అంశాలపై ఏఐటియుసి పోరాటం కొనసాగుతుందని సీతారామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు అక్బర్ అలీ, రంగు శ్రీను, మిట్ట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జోగాపూర్ విద్యార్థి ప్రతిభ

చందుర్తి నవంబర్ 20 ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి ఇన్నోవేషన్ మేళా లో చం దుర్తి మండలం జోగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి బొల్లం శ్రీవిన్ గురువారం ప్రథమ బహుమతి సాధించి 3000 రూపాయల నగదుతో పాటు జ్ఞాపిక, ప్రశంస పత్రం అందుకున్నాడు. గైడ్ టీచర్ మేడికాల అంజయ్య నేతృత్వంలో స్థిరమైన వ్యవసాయంలో యంత్రాన్ని తయారుచేసి ప్రదర్శించినందుకు ఉన్నత పాఠశాలల విభాగంలో (సుస్థిర వ్యవసాయం) అనే ఉప అంశంలో ఈ బహుమతి లభించింది. గైడ్ టీచర్ అంజయ్య మాట్లాడుతూ ఈ యంత్రం ద్వారా వరి, గోధుమ పంట నుండి వడ్లు, గోదుమలు సులువుగా వేరు చేయవచ్చు. హార్వెస్టర్ ఖర్చులు ఎక్కువగా ఉన్న ఈ రోజుల్లో ఈ యంత్రం ద్వారా తేలికగా చాలా తక్కువ ఖర్చుతో పంటలను కుప్ప నూర్చవచ్చు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రాజు, పాఠశాల కమిటీ చైర్ పర్సన్ లావణ్య, ఉపాధ్యాయులు మహేష్, జావిద్, గోవర్ధన్, శ్రీనివాస్, పద్మ, నర్సయ్య విద్యార్థిని, గైడ్ టీచర్ ను అభినందించారు.

## ఓసిపి I ప్రైవేట్ డ్రైవర్‌కు అండగా నిలిచిన ఉద్యోగులు

### రూ.45,400 ఆర్థిక సహాయం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఓసిపి 1 ప్రైవేట్ డ్రైవర్ వేగోలపు శ్రీనివాస్ గత నెలలో రోడ్డు ప్రమాదానికి గురై కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అదేవిధంగా కిడ్నీ వ్యాధితో డయాలసిస్ చేయించుకుంటున్నాడు. వారి కుటుంబ ధీన స్థితిని తెలుసుకున్న ఓసిపి 1 సిరిలే ఉద్యోగులు రూ.34,700, సర్వే డిపార్ట్మెంట్ ఉద్యోగులు రూ.10,700 మొత్తం రూ.45,400 జమ చేసి శ్రీనివాస్ భార్య లావణ్యకు ఓసిపి 1 ఆపరేషన్స్ సైట్ ఆఫీస్ వద్ద గని మేనేజర్ రావుల పాపయ్య, సీరిలే షిఫ్ట్ ఇన్‌చార్జ్ వినాయక్, సర్వే అధికారి ఫణింద్ర, సంక్షేమ అధికారి కోక సాయి స్వరూప్, కార్మిక యూనియన్ నాయకులు గద్దం తిరుపతి యాదవ్, దుగ్యాల తిరుపతి రావులు ఉద్యోగుల సమక్షంలో అందజేశారు. మిగతా ఉద్యోగులు కూడా ముందుకు వచ్చి శ్రీనివాస్‌కు, ఆయన కుటుంబానికి చేయూతనివ్వాలని గని మేనేజర్ రావు పాపయ్య కోరారు.

## ఘనంగా కార్తీక మాసం చివరి రోజు వనభోజనం

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త



కార్తీకమాసములో బంధువులు, స్నేహితులతో కలసి చెట్ల నీడలో కలసి భోజనం చేయటాన్ని వన భోజనం అంటారు. ఇలా చేయడం అనేది ప్రకృతితో మన బంధాన్ని గుర్తుచేసుకునే రోజుగా చెప్పవచ్చు ఈ సంవత్సరం 2025 నవంబర్20 గురువారం రోజుతో కార్తీక మాసం పూర్తి అవుతుంది అనే సందర్భంలో మళ్ళీ వచ్చే కార్తీక మాసం2026 సంవత్సరం వరకు గుర్తుగా ఈ కార్యక్రమంను లక్ష్మీ నరసింహస్వామి సేవసమితివారు నిర్వహించు కుంటున్నాము అని మా ప్రతినిధి కి తెలిపారు. ఈ వనభోజనం ప్రాముఖ్యత ను తెలుపుతూ ప్రకృతి వనభోజనం కార్తీక మాస పూజా విధుల్లో ముఖ్యమైనది. కార్తీక మాసంలో వనభోజనం ఆచరించడం ఆధ్యాత్మిక, సామాజిక భావనలను పెంచుతుంది. ముక్తికే కాదు సమైక్యతకు, చక్కని ఆరోగ్యానికి దోహదపడుతాయి. పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతాయి. వన భోజనం అంటే పచ్చటి ఆకుల మధ్య ప్రకృతి వనభోజనం కార్తీక మాస పూజా విధుల్లో ముఖ్యమైనది.

## యువత సేవలో ముందుండాలి

### ఎస్సై కొట్టె ప్రసాద్

గోదావరిఖని, ప్రభాతవార్త:



కమాన్‌పూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెబెల్ రాజ్‌కుమార్ నాయకత్వంలో నూతన యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బృందంగా మండల ఎస్సై కొట్టె ప్రసాద్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సైకి శాలువాకప్పి సత్కారం అందజేశారు. గ్రామస్థాయిలో యూత్ కాంగ్రెస్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు, గ్రామ యువత ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రజాభద్రత అంశాలపై సమగ్రంగా చర్చించారు. సమావేశంలో ఎస్సై కొట్టె ప్రసాద్ మాట్లాడుతూ, "యువత సేవాభావంతో ముందుండాలి. గ్రామాల్లో శాంతి, భద్రతలకు మీరు అయిదు చేసేది అభినందనీయం. పోలీసు శాఖకు మీ సహకారం అవసరం" అని పేర్కొన్నారు. గ్రామ శాంతిభద్రతల విషయంలో యూత్ నాయకులు పోలీసుల పక్కన నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్థాయిలో నూతన శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ, ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయడమే తమ మొదటి లక్ష్యమని, ప్రతి ప్రజా సమస్యను బాధ్యతగా ఎదుర్కొని పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పోలీస్ శాఖతో సమన్వయంగా గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిగురు రవీందర్, జూలపల్లి గడ్డం రాజమహేందర్, పెంచికల్ పేట లింగాల రాజేందర్, రొంపికుంట గుమ్మడి రాజ్‌కుమార్, సిద్దిపల్లి బంగారి మహేష్, పేరేపల్లి కలవేన రమేష్, గొల్లపల్లి నాగపురి అజయ్, నాగారం బూస నరేష్, గుండారం వడ్లకొండ అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో పాలకవర్గం పదవి కాలం పొడగింపు

### హైకోర్టు ఉత్తర్వులు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** మండలంలోని కొలనూర్ సింగిల్ విండో పరిధిలో పాలకవర్గం పదవికాలం పొడగించడంతో సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల పదవీకాలం ముగియడంతో అధికారికి బాధ్యతలు అప్పగించారు. ఈక్రమంలో పాలకవర్గం సభ్యులు హైకోర్టును ఆశ్రయించడంతో పదవీకాలం పొడగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో గురువారం చైర్మన్ రామ్మోహన్‌రావుతో పాటు వైస్ చైర్మన్ కాశవేణి మహేష్యాదవ్, డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఈవో రాజేశం తదితరులు ఉన్నారు.



## జర్నలిస్టు కూతురి వివాహానికి తోటి జర్నలిస్టుల చేయూత

### రూ. 25 వేల ఆర్థిక సహాయం అందించిన పెద్దపల్లి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



దివంగత టివి జర్నలిస్ట్ జనగామ నిరంజన్ కూతురి వివాహానికి తోటి జర్నలిస్టుల చేయూత అందించారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో తోటి జర్నలిస్టులు గురువారం నిరంజన్ సతీమణి ఉమారంజన్, కుమారుడు అనుదీప్, ఇతర కుటుంబ సభ్యులను కలిసి రూ.25వేల సహాయంగా అందించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, అనేక సంవత్సరాలు టివి జర్నలిస్టుగా పనిచేసిన నిరంజన్ ప్రజా సమస్యలను, అవినీతిని వెలుగులోకి తీసుకువచ్చాడని గుర్తు చేశారు. 20యేళ్ళకు పైగా జర్నలిస్టుగా కొనసాగినప్పటికీ ఆయన ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమేనన్నారు. ఆయన మరణం తర్వాత కుటుంబ గడవడం కష్టంగా మారిందని, ఈ నేపథ్యంలో కుమార్తె వివాహం జరగనుండగా తామంతా ముందుకు వచ్చినట్లు వివరించారు. తోటి జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ క్లబ్ కట్టుబడి ఉంటుందని శ్రీనివాస్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపాల్, ఉపాధ్యక్షులు బెజ్జంకి నరేష్, తిర్రి తిరుపతి గౌడ్, కోశాధికారి ఆరెల్లి మల్లేష్, సీనియర్ జర్నలిస్టులు బొల్లబత్తుల రాజేందర్, అంకరి ప్రకాష్, కీర్తి రమేష్, బైరెశెట్టి రాజు, కత్తెర్ల తిరుపతి యాదవ్, అనకట్ల ప్రసాద్, ముద్దసాని సమ్మయ్య, లచ్చన్న, సుధాకర్ గౌడ్, సుంకె రాజు, అవునూరి సంపత్, నాగపురి తిరుపతి, మారుపాకల అంజి, కొయ్యడ తిరుపతి, సాబీర్ పాషా, కట్ట నరేంద్రచారి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు క్షేత్ర స్థాయి శిక్షణ

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:
జగిత్యాల మండలం లింగంపేట గ్రామంలో 2025 నవంబర్ 20న ఏడోవ చిన్న తరహా నీటి వనరుల గణన, రెండోవ జలాశయంల గణన కార్యక్రమం సందర్భంగా, ముఖ్య ప్రణాళిక అధికారి ఆధ్వర్యంలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు క్షేత్ర స్థాయి శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న చెరువులు, బావులు ఇతర నీటి వనరులను ప్రత్యక్షంగా సందర్శించి మొబైల్ అప్ ద్వారా డిజిటల్ పద్ధతి లో గణన చేసి నమోదు చేశారు ఈ గణన జిల్లావ్యాప్తంగా ప్రత్యక్షంగా ఎన్యూమరేటర్లచే సోమవారం నుండి ప్రారంభించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో కార్యాలయ గణాంక అధికారి మండల ప్రణాళిక, గణాంక అధికారులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

**ఐసిడిఎస్ సీడీపీవో మణెమ్మ.**





మెట్ పల్లి,ప్రభాతవార్త: బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ఐసిడిఎస్ సీడీపీవో మణెమ్మ అన్నారు. మండలంలోని వెల్లుల్ల గ్రామంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో,గ్రామపంచాయతీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్య క్రమానికి ఐసిడిఎస్ సిడిపిఓ మణెమ్మ,జిల్లా బాలల పరిరక్షణ విభ్భాగ నుండి పరిరక్షణ అధికారి పడాల సురేష్ ముఖ్యఅథితులుగా హాజరయి.. బాల్య వివాహంపై అవగాహన, బాల్య వివాహ చట్టం 2006, పోక్సో చట్టం 2012,మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీడీపీవో మణెమ్మ మాట్లాడుతూ..బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి ,21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష ,లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని,బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని పేర్కొన్నారు. బాలల పరిరక్షణ అధికారి సురేష్ మాట్లాడుతూ.. బాలబాలికలు మత్తు కి బానిస అవ్వడం, మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని,18 సంవత్సరాల లోపు బాలబాలికలకి రక్షణ, సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే ఉచిత అత్యవసర ఫోన్ సేవా సౌకర్యం చైల్డ్ హెల్ప్ లైన్1098, పోలీస్ 100, సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ హేమలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిపి లు తోగిటి అంజయ్య, మారు సాయిరెడ్డి,అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల వివోలు తదితరులు పాల్గొన్నారు.

# మాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :**



ఈ నెల 26న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించే రాజ్యాంగ హక్కుల సాధన సభ కోసం మెట్ పల్లి మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మెట్ పల్లి మాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ.. రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణ జీవో నెంబర్ 99 ని అలాగే జీవో నెంబర్ 29 ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో మాలల ఆధ్వర్యం లో జంతర్ మంతర్ వద్ద జరిగే మహాసభకు మాలలు తరలిరావాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ఎస్సీలకు 20 శాతం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు.ఎస్సీ మాల ఉప కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అలాగే భారత కరెన్సీ నోట్ పై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటో ముద్రించాలని తెలిపారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఎస్సీలకు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు. ఎస్సీ గురుకు లాలలో ఉపాధ్యాయులను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. దళితులను విభజించు పాలించే బ్రిటిష్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం 1 అధ్యక్షుడు దాసరి బాబు, 2 అధ్యక్షులు సోమిరెడ్డి రాజయ్య, 3 అధ్యక్షులు పొట్ట రాజేశ్వర్, నాయకులు నీరటి రవీందర్, గద్దల బాలరాజు, గోరువంతుల మారుతి, సోమిడి శివ, బత్తుల లక్ష్మణ్ , భూరం అంజయ్య, ధ్యావతి నారాయణ, పొట్ట ప్రసాద్, సోమిడి రాజ్ కుమార్, నరేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ చెక్కు అందచేత

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**



మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యం లో రూ. రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కును ముద్దుల నవ్య అనే మహిళకు గురువారం బ్యాంక్ మేనేజర్ ఉంగరాల కిరణ్ కుమార్ అంద చేశారు. గతంలో ముద్దుల రాజు అనే వ్యక్తి ఆర్థిక అక్షరాస్యత ద్వారా అవ గాహన పొంది,బ్యాంక్ ఇన్సూరెన్స్ పథకంలో నమోదు చేయించుకోగా.. ఇటీవల సదరు వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందగా..ఇన్సూరెన్స్ చెక్కును అతని భార్యకు అందచేసినట్లు బ్యాంక్ మేనేజర్ తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మంగలపెల్లి భూమేశ్వర్, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ లు రాజేష్,రాకేష్,రజిని,ఏఎన్ఎం అంజలి,ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికా సంరక్షణకు చర్యలు

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**



బాలికా సంరక్షణకు బేటీ బచావోబేటీ పడావో కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా ఉమెన్,చైల్డ్ వెల్ఫేర్ సిబ్బంది శ్రీకన్య పేర్కొన్నారు.మండలంలోని చౌలమద్ది గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలికా సంరక్షణ గూర్చి గ్రామస్తులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శి రవి మాట్లాడుతూ.. అబ్బాయి, అమ్మాయిలకు చట్టప్రకారం పెళ్లి వయసు వచ్చాకే వివాహ్నా చేయాలని అన్నారు.పిల్లలను ఉన్నత స్థాయి చదువు కోసం ప్రోత్సహించాలని, సరైన పోషకాహారం అందించాలని తెలిపారు. ఈకార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగ్గయ్య,కారోబార్ వాసాల రాములు, అంగన్వాడీ టీచర్లు దీప,కవిత,ఏఎన్ఎం సుజాత,వివోఏ లు పవిత్రవాని,హరిత,తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ అధికారికి సన్మానం

**భూపాలపల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త** భూపాలపల్లి సింగరేణి బిసి అండ్ ఓ బి సి లైజనింగ్ ఆఫీసర్ ఎస్ ఈ బాలరాజు ట్రాన్స్ఫర్ అయిన సందర్భంగా బీసీ అండ్ ఓబిసి అసోసియేషన్ తరపున ఘనంగా సన్మానించడ మైనది. ఈ సన్మాన కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం కవీంద్ర, పర్సనల్ ఆఫీసర్ మారుతి , వీటీసీ మేనేజర్ పాతక్ బిసి అండ్ ఓబిసి సెంట్రల్ కమిటీ మెంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండు రాజు, భూపాలపల్లి ఉపాధ్యక్షులు మురళీమోహన్ , కార్యదర్శి నవీన్ కుమార్, అప్పని శ్రీనివాస్ మొదలగువారు పాల్గొనడం జరిగింది.



# మెట్‌పల్లి వార్త



# మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ పరిశీలన

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :**



మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ పనులను మున్సిపల్ కమిషనర్ టి మోహన్ గురువారం సిబ్బందితో కలిసి పరిశీలించారు. మిషన్ భగీరథ అధికారులను పైప్ లైన్ లీకేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తు పనులు రెండు రోజుల్లో పూర్తి చేస్తామని భగీరథ అధికారులు కమిషనర్ కు తెలిపారు. పట్టణంలో రెండు రోజులుగా నీటి సరఫరా ఆగిపోవడంతో.. ప్రజలకు నీటి ఇబ్బందులు కలగకుండా నీటి ఎద్దడి ఉన్న వార్డులలో ట్యాంకర్లతో సరఫరా చేస్తామని తెలిపారు. కమిషనర్ వెంట మిషన్ భగీరథ సూపర్వైజర్ దినేష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ తదితరులున్నారు.

# నిదులు మంజూరైన పనులను తక్షణమే ప్రారంభించాలి

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం.**



**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:** పట్టణంలోని ఆరపేట శివారులో అమ్మవారి ఆలయం వద్ద కు వెళ్లే మార్గంలో నీటి ప్రవాహం ఉన్నందున అట్టి దారిపై వంతెన నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు కు విన్నవించగా సానుకూలంగా స్పందిస్తూ అట్టి నిర్మాణానికి నిధులు రెండు లక్షల రూపాయలను ఎస్ డి ఎఫ్ ల నుండి మంజూరు చేయించడం జరిగిందని..పనులు వెంటనే ప్రారంభించాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం అన్నారు. మున్సిపల్ అధికారులు డి ఈ, ఏ ఈ ల సమక్షంలో అమ్మవారి ఆలయం దగ్గరికి వెళ్లే మార్గం వద్దకు గురువారం వెళ్లి సమస్యను పరిష్కరించి, నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నట్లు పట్టణ అధ్యక్షులు తెలిపారు. ప్రజలకు, వాహనాలకు ఇబ్బంది కలగకుండా తక్షణమే పనులు ప్రారంభించాలని జెట్టి లింగం సూచించారు.

# వార్డు అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇటీవల విడుదలైన 18 కోట్ల 20 లక్షల అభివృద్ధి నిధుల నుండి పట్టణంలోనీ 14వ వార్డుకు నిధులు కేటాయించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ కు గురువారం బీజేపీ 14వ వార్డు ఇన్చార్జి దొణికెల నవీన్ వినతిపత్రం అందజేశారు. మేరకు ఆయన మాట్లాడుతూ 14వ వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ ,తాగునీటి సమస్య లేకుండా తక్షణమే నిధులు మంజూరు చేయాలని కమిషనర్ కు విన్నవించినట్లు ఆయన పేర్కొన్నారు.




## తెలంగాణ మైనారిటీ బాలికల హాస్టల్ సందర్శన

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ బాలికల ట్రైబల్ హాస్టల్ ను జిల్లా వైద్యాధికారి రజిత ఆకస్మికంగా సందర్శించారు. ఈ మేరకు బాలికల ఆరోగ్యము వ్యక్తిగత పరిశుభ్రతలో రుతుస్రావం, పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తూ, తినే ముందు, బాత్రూం బయటికి వెళ్లి వచ్చిన తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలి అని విద్యార్థులకు సూచించారు. చలి ఎక్కువగా ఉన్న దృష్ట్యా ఉన్ని దుస్తులు ధరించి, ఆరోగ్యం కాపాడుకోవాలని పేర్కొన్నారు. ఆహార పదార్థాల నిల్వలను, తయారు చేసే ఆహార పరిస్థితిని, ఆహార పదార్థాలు తయారు చేసే వ్యక్తులను పరిశీలన చేయాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత కాళ్లు చేతులు శుభ్రంగా, చేతి వేల గోర్లు చిన్నగా కత్రించుకోవాలని, తలలో వెంట్రుకలు రాలకుండా టోపీ ధరించాలని, చేతులకు గ్లౌజులు కాళ్లకు సాకుస్ ధరించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత, డాక్టర్ సంపత్ కుమార్, సి హెచ్ ఓ బాలచంద్రం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## హలో మాల చలో ఢిల్లీ విజయవంతం చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త

:హలో మాలచలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం పిలుపునిచ్చారు. జిల్లా ఇన్చార్జి ఎర్ల రాజ్ కుమార్ తో కలిసి గురువారము గంభీరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట హలో మాల చలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. రాజ్యాంగ హక్కుల సాధనకై ఈనెల 26 న హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాలలపై జరుగుతున్న దాడులకు విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షి ంచాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం



ముద్రించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్యాల రాజ్వీర్, ఎగదండి స్వామి, ఏడబోయిన రాజు, పిట్ల రఘు బండ రమేష్ గడ్డి సురేష్, మండల అధ్యక్షులు గన్నె నాగరాజు, లక్కం బాబు, మండల నాయకులు దోసల రామచంద్రం, దోసల శంకర్, టేకుమల్ల ప్రవీణ్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

..తంగళ్ళపల్లి,ప్రభాత వార్త.




తంగళ్ళపల్లి మండల ముదిరాజ్ సంఘం ఎన్నికల్లో మండల అధ్యక్షునిగా బోన్ల శ్రీశైలం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం రోజున మండల ముదిరాజ్ సంఘం సమావేశం నిర్వహించారు . ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య, దేవుని నరసయ్య ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. మండల సంఘ సభ్యుల ఏకగ్రీవ తీర్మానంతో మండల అధ్యక్షునిగా బోన్ల శ్రీశైలం, ఉపాధ్యక్షునిగా మాల వేణి ఆనందం, ప్రధాన కార్యదర్శిగా బొజ్జ దేవరాజు, కార్యదర్శిగా చిట్యాల పోచయ్య, సహాయ కార్యదర్శిగా భీమరి రాములు, కోశాధికారిగా వెంకటేశం, సలహాదారులుగా రెడ్డవేని మల్లేశం, పసుల తిరుపతి, కాటు మల్లేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అనంతరం నూతన అధ్యక్షుడు శ్రీశైలం మాట్లాడుతూ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు.

## కోతుల నివారణకు విరాళాల సేకరణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

విచ్చలవిడిగా గంభీరావుపేట మండల కేంద్రంలో విహారిస్తున్న కోతుల నివారణకై గురువారము విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో నాలుగు రోజులుగా కోతులు పట్టే కార్యక్రమం నిర్వహిస్తుండి ఇప్పటివరకు గ్రామంలో 400 కోతుల వరకు పట్టి దూర ప్రాంతంలో విడిచిపెట్టారు. వేల సంఖ్యలో కోతులు గ్రామంలో తాండవిస్తున్నాయి. ఒక్కొక్క కోతి పట్టడానికి పట్టిన వారికి రూ.300 ఇవ్వాల్సి ఉండగా, వాటి విరాళాల సేకరణకై గ్రామంలోని వ్యాపార వాణిజ్య దుకాణాలతో పాటు ఇంటింటా డబ్బులు వసూలు చేసే కార్యక్రమం చేపడుతున్నారు. వేల సంఖ్యలో గ్రామంలోని జనవాసాలపై కోతులు సంచరిస్తున్నాయి. గ్రామంలోని కోతులను నివారించడానికి పెద్ద ఎత్తున డబ్బులు అవసరం ఉన్న దృష్ట్యా కోతుల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ ఇంటింటా విరాళాలు సేకరిస్తున్నారు. కోతుల నివారణకు గ్రామంలోని సంఘాల వారిగా ప్రజలు వ్యాపారస్తులు ఉద్యోగులు తదితర వారు సహకరించవలసిందిగా కోరుతున్నారు. పట్టణ అభివృద్ధి సమన్వయ సమితి ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ, కూర అంజయ్య, గోగు లింగం యాదవ్, మాజీ సర్పంచ్ రాగిశెట్టి నారాయణ, గోపగారి లక్ష్మీ ్మనారాయణ గౌడ్, శనిగరపు ఆనందం, చిలుక ప్రశాంత్, శ్రీ గాద గణేష్, లక్షి ్మపురం రాజు గౌ



## ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన నిందితుడి అరెస్ట్

కార్ సీజ్, జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలింపు.

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని వల్లంపట్ల గ్రామ శివారులోబుధవారం ఆర్టీసీ డ్రైవర్ బాలరాజుపై దాడి చేసిన నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు రూరల్ సి ఐ మొగిలి గురువారం సాయంత్రం తెలిపారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన పిట్ల శ్రీకాంత్ టి ఎస్ 07 హెచ్ జె 6969 తన కారుకు తేదీ19న మధ్యాహ్నం సమయంలో ఇల్లంతకుంట నుండి సిరిసిల్ల వెళ్తున్న సిరిసిల్ల డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ సైడ్ ఇవ్వలేదని కొంత దూరం వెళ్లిన తర్వాత తిరిగి వచ్చి ఆర్టీసీ బస్సుకు కారును అడ్డుగా నిలిపి బస్సు డ్రైవర్ బాలరాజును దుర్భాషలాడి బస్సు డ్రైవింగ్ క్యాబిన్లోకి వచ్చి డ్రైవర్ అయిన కల్లూరి బాలరాజును చితకబాదినట్లు పేర్కొన్నారు. బస్ అద్దాన్ని పగలగొట్టడానికి రాయితో విసరగా అద్దం పగిలి రోడ్డుకు పక్కన కూర్చున్న వల్లంపట్ల గ్రామానికి చెందిన సంధి వజ్రవ్వ మోకాలిపై పడి గాయమైనట్లు విచారణలో పేర్కొన్నారన్నారు. నిందితునిపై ఎదురు తిరిగిన ఓబులాపూర్ గ్రామానికి చెందిన ప్రయాణికురాలు బత్తుల రాజవ్వతో కూడా నిందితుడు వాగ్వాదానికి దిగినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ అశోక్, కానిస్టేబుళ్ళు ఉన్నారు.

## పేదింటి వివాహానికి కేటీఆర్ చేయూత

గంభీరావుపేట, ప్రభాతవార్త

పేదింటి వివాహానికి మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే తారక రామారావు చేయూతనందించారు. లక్ష రూపాయలు వివాహ ఖర్చులకై కేటీఆర్ సమకూర్చగా అట్టి డబ్బులు బిఆర్ఎస్ నాయకులు గురువారము వారికి అందించారు. వివరాల్లోకి వెళితే గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామానికి చెందిన దాన వేణి శ్రీయ తల్లి విజయ గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. తండ్రి దాన వేణి లక్ష ్మణ్ ఉపాధి నిమిత్తము గల్ఫ్ వెళ్లాడు. ఇక్కడ చేసిన అప్పులు తీరకపోవడంతో ఈ నెల 23న జరిగే కూతురు వివాహానికి రాలేకపోతున్నాడు. తల్లి రోడ్డు ప్రమాదంలో మృతి చెంది, తండ్రి ఉపాధి వేటలో గల్ఫ్ లో ఉండగా బంధువుల సహకారంతో జరుపుతున్న పేదింటి వివాహానికి కేటీఆర్ తన వంతు సహాయం లక్ష రూపాయలు సమాకూర్చారు. అట్టి డబ్బులు స్థానిక బిఆర్ఎస్ నాయకులు కొమిరిశెట్టి లక్ష ్మణ్, కోలుముల బాలరెడ్డి, ఎర్రమ్ అంజిరెడ్డి, సురేందర్, భాస్కర్, సతీష్, లక్షి ్మ నారాయణ, శ్రీనివాస్, మల్లారెడ్డి లు కలసి పెళ్ళి కూతురుకు అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన కేటీఆర్ కు కుటుంబీకులు, బంధువులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## 9,10 తరగతుల విద్యార్థులకు ఉపకార వేతనాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ప్రభుత్వ పాఠశాలలలో 9మరియు10వ తరగతి చదివే విద్యార్థులకు ఉపకార వేతనాలు పొందడానికి అవకాశం ఉన్నట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ గురువారం తెలిపారు. అర్హులైన విద్యార్థులు సంవత్సరానికి గాను 4 వేల రూపాయలు నగదు పొందవచ్చునన్నారు. విద్యార్థులు దరఖాస్తు చేయడానికి కుల, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు జిరాక్స్, జాతీయ బ్యాంకులో తల్లిదండ్రులు మరియు విద్యార్థి తో తీసిన ఖాతా, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో కలిగివుండాలని సూచించారు. వివరాలకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని ఆయన కోరారు.

## అతిథి అధ్యాపకుల కోసం ఆహ్వానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని రహీం ఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో ఆంగ్ల అధ్యాపకులుగా పని చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిని ్సపాల్ గంగాధర్ పిలుపునిచ్చారు. గంటల ప్రాతిపదికన 9 నుండి 12 వ తరగతి విద్యార్థులకు ఆంగ్లం బోధించడానికి అర్హులైన అభ్యర్థులు ఈ నెల 25 తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు పాఠశాలలో ఈ నెల26 న ఇంటర్వ్యూ నిర్వహించబడుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## దళితులపై అగ్రవర్ణాల కుట్ర తగదు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల దళితులపై అగ్ర వర్ణాల నాయకులు కుట్రలు చేయడం మానుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ పేర్కొన్నారు. మండల కేంద్రవ ఖలోగు రువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలములో కాంగ్రెస్ అధికార పార్టీ అగ్రవర్ణ నాయకులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దళితులకు అందకుండా కుట్ర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దళితులను ఆర్థికంగా, రాజకీయంగా అణచివేయాలని చూస్తే సహించమని హెచ్చరించారు. వ్యక్తి గత స్వార్థ రాజకీయ లబ్ది కోసం పార్టీలు మారుకుంటూ పేదప్రజలను బానిసలుగా చూడడం, దళిత ఎమ్మెల్యే ప్రాతినిథ్యం వహిస్తున్న మానకొండూర్ నియోజకవర్గంలోదళిత నిరుపేద కుటుంబాలకు చెందిన వారిపై అగ్రవర్ణ నాయకులు కుట్రలు చేయడం చాలా సిగ్గు చేటని అన్నారు. ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ నిరుపేద దళిత కుటుంబాలకు న్యాయం చేయడానికి కృషి చేయాలని కోరారు. లేనియెడల రానున్న స్థానిక ఎన్నికల్లో ఓటు ధ్వారా తగిన గుణపాఠం చెప్పడానికి దళితులను ఏకం చేసి ఉద్యమాలు చేపడుతామని తెలిపారు.

## ఘనంగా బాలల హక్కుల వారోత్సవాలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలలో ఘనంగా బాలల హక్కుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గురువారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం వేడుకలలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ ్మ రాజం హాజరయ్యారు . గర్భిణీలు బాలింతలు చిన్నారులతో వారికి అందుతున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ ఆహార భద్రత చట్టం గురించి, విద్యా హక్కు చట్టం గురించి వివరించారు. లింగ నిర్ధారణ చేయడం, గర్భవిచ్చితికి పాల్పడడం వల్ల బాలికలను నిష్పత్తి తగ్గిపోవడం జరుగుతుందని తెలిపారు . గర్భిణీలు మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దివ్య, డిసిపిఓ కవిత , కోఆర్డినేటర్ రోజా పాల్గొన్నారు.

# గ్రంథాలయయలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

◆విద్యార్థులకు గ్రంథాలయల ఆవశ్యకతను తెలుపాలి

◆జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





గ్రంథాలయాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదరపు కలెక్టర్ రాజా గౌడ్ పేర్కొన్నారుజిల్లా గ్రంథాలయసంస్థ జగిత్యాల ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా గురువారం ముగింపు సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ మరియు పర్సన్ ఇంచార్జ్ జిల్లా గ్రంథాలయసంస్థ బి. రాజ గౌడ్ జ్యోతి ప్రజ్వలనం చేసి ముగింపు సమావేశాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి రాము హాజరైనారు. గత వారం రోజులుగా విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ బి. రాజ గౌడ్ మాట్లాడుతూ పిల్లలకు గ్రంథాలయం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ప్రతిరోజు గ్రంథాలయానికి వెళ్లి పుస్తకాలు చదువుకునే అలవాటు చేసుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో డి.ఈ.ఓ.రాము, గ్రంథాలయ సంస్థ అధికారులు, స్థానిక పుర ప్రముఖులు, వివిధ పాఠశాల, కళాశాలలకు సంబంధించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, అధ్యాపకులు, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా

రైస్ మిల్లులకు పంపించాలి

అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బీ.ఎస్ లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత అన్నారు. గురువారం రోజున ఎండపల్లి మండలం, గుళ్లకోట, అంబారి పేట్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను, రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదేరోజు రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలని అన్నారు. హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండపెల్లి తహశీల్దార్లు, సివిల్ సప్లై అధికారులు, సెంటర్ ఇంచార్జులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ పోటీలో అక్షర పాఠశాల సంచలనం

జోనల్ లెవల్ పోటీలకు ఎంపికైన అక్షర పాఠశాల విద్యార్థి

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని అక్షర ఉన్నత పాఠశాల విద్యార్థి ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ పోటీలో ఎంపికై సంచలనం సృష్టించారు. డిసెంబర్ 6,7తేదీల్లో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగనున్న అస్మిత ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ పోటీలకు కొల్వాయి లోని అక్షర పాఠశాల విద్యార్థి ఆడెపు హర్షిత్ ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ పైడి మారుతి తెలిపారు. బుధవారం జగిత్యాలలో నిర్వహించిన లీగ్ పోటీల్లో అండర్ 14 పాయింట్ ఫైట్ 58 కిలోల విభాగంలో పాల్గొని ప్రతిభ కనబర్చి సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారుతి మాట్లాడుతూ మారుమూల పల్లెల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసి ఉన్నత స్థాయిలో నిలపడానికి మా అక్షర పాఠశాల కృషి చేస్తుందని, విద్యతోపాటు క్రీడల్లో మానసిక విభాగాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పరీక్షలలో ప్రతిభ కనబరిచేలా విద్యార్థులకు బోధించడంతోపాటు విద్యార్థులు క్రీడల్లో తమకు నచ్చిన ఆటలలో వారి ఇంట్రెస్ట్ మేరకు ప్రతిభ కనబరిచేలా అక్షర పాఠశాల యాజమాన్యం కృషి చేస్తుందని అన్నారు. చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ కనబరచే విద్యార్థులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని తెలిపారు. బీర్పూర్ మండల పేరును రాష్ట్రస్థాయిలో మారుమోగేలా చేసి కేల్ ఇండియా కిక్ బాక్సింగ్ పోటీలో సెలెక్ట్ అయిన విద్యార్థి హర్షిత్ ను ప్రిన్సిపాల్ నిరంజన్, కిక్ బాక్సింగ్ కోచ్ కస్తూరి ప్రవీణ్, పిఈటీ మహేష్, ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్రస్థాయిలో నుండి జాతీయస్థాయిలోకి ఎంపిక కావడానికి పాఠశాల యాజమాన్యం తరఫున పూర్తిస్థాయిలో ప్రోత్సాహం అందిస్తామని ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అక్షర పాఠశాల యాజమాన్యం తరఫున సహాయ సహకారాలు అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని పాఠశాల కస్పాండెంట్ మారుతి తెలిపారు.

# జగిత్యాల వార్త



## ఉసిరి చెట్టు కింద వనభోజనాలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జిల్లా కేంద్రలో శ్రీ కోదండ రామాలయంలో కార్తీకమాసం అమావాస్య పురస్కరించుకుని పట్టణంలోని సౌందర్యల హరి, భక్తులు సామూహిక సౌందర్యలహరి శ్లోకాలు పారాయణం చేసి ఉసిరి చెట్టు కింద వనభోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది మాత లు, భక్తులు, పాల్గొన్నారు. ఈ నాటి కార్యక్రమంలో సౌందర్యలహరి నిర్వాహకులు గంప రజని, నార్ల రజని, పాత రాధ, ప్రముఖ వ్యాఖ్యాత పామ్ పట్టి రవీందర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, మాజీ ఆలయ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పురుషుల జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఈనెల 22వ తేదీ శనివారం రోజున సీనియర్ పురుషుల సాఫ్ట్బాల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మనోహర్ వెంకటేష్ లు తెలిపారు ఈ ఎంపిక పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఇప్పటివరకు సబ్ జూనియర్/జూనియర్/సీనియర్ రాష్ట్ర లేదా జాతీయస్థాయిలో ఆడినటువంటి క్రీడాకారులకు మాత్రమే అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు కొత్తగా ఆడే క్రీడాకారులకు 22 సంవత్సరాల లోపు మించరాదని తెలిపారు ఆసక్తిగల క్రీడాకారులు ఉదయం 10 గంటలకు ఆధార్ కార్డ్ రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో ,ఎవరికి కిట్ వారి వెంట తెచ్చుకోవలెనని తెలిపారు.

## జగిత్యాల కోర్టుకు హాజరైన ఎమ్మార్పీఎస్ నేతలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు, 2022లో మల్యాల ఎక్స్ రోడ్ రహదారి దిగ్బంధం కేసులో ఎమ్మార్పీఎస్ నాయకులైన మీసాల సాయిలు, నక్క సతీష్, సురుగు శ్రీనివాస్, బొల్లె అనిల్, నలువాల వినోద్ లుపై మల్యాల పోలీసులు కేసు నమోదు చేయగా, ఆ కేసు విచారణలో భాగంగా గురువారం కోర్టుకు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ పోరాటాలతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ నాయకులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# మానవాళికి నిస్వార్థ సేవే భక్తికి సారాంశం

మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



మానవాళికి నిస్వార్థ సేవ చేయడమే భక్తికి సారాంశం అని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా దేశానికి ఆదర్శమని పేర్కొన్నారు. సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకల సందర్భంగా స త్య సాయిబాబా చిత్రప టా నికి పూజలు చేశారు. అనం తరం జిల్లా కేంద్రంలోని శ్రీ సత్య సాయి సేవా సమితి జగిత్యాల మ హిళా విభాగం ఆధ్వ ర్యంలో దు ప్పట్లు, పులిహోర ప్యాకెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ప్రతి ఏటా సత్య సాయి జయంతి వేడుకల సం దర్భంగా పలు కార్య క్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరించిన మల్లేశం యాదవ్

కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త):

ది కరీంనగర్ గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ లిమిటెడ్ కరీంనగర్ సహకార వారోత్స వాల సందర్భంగా పద్మానగర్ గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా యూనియన్ కార్యాలయంలో ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా చైర్మన్ బాశవేణి మల్లేశం యాదవ్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లేశం యాదవ్ మాట్లాడుతూ భారత మొదటి ప్రధాని నెహ్రూ ప్రవేశ పెట్టిన సహకార సంఘాలు ఏర్పాటు చేసి 72 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబరు14 నుండి 20 వరకు సహకార వారోత్సవాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా గురువారం యూనియన్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించడం జరిగిందన్నారు. అలాగే జిల్లా స్థాయిలో గ్రామ



గొర్ల పెంపకం దార్ల సంఘాలు గ్రామ గ్రామాన ఉండేటువంటి సమస్యలను జిల్లా కార్యవర్గం దృష్టికి తీసుకొని వస్తె త్వరితగతిన పరిష్కరించుటకు మావంతు కృషి చేస్తామన్నారు.. నెహ్రూ ప్రవేశ పెట్టిన నాబర్డ్, ఎన్ సిడిసి ద్వారా నిధులతో సహకార సంఘాలు బలోపేతం చేయబడ్డాయన్నారు. సహకార సంఘాలు బలోపేతం తో సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి సాధించుటకు నూతన ఆధునిక పద్ధతులను అవలంబించి అభివృద్ధి సాధించాలని సహకార సంఘాల నేటి పరిస్థితుల దృష్ట్యా నాణ్యత కలిగిన ప్రచారంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుక్కల సంతోష్ ,జిట్టవేణి పర్వరాములు, అవురగొణి శ్రీహరి, జంగ కొమురయ్య, వేల్పుల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యార్థిని జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

కరీంనగర్ రూరల్,(ప్రభాతవార్త):

అత్యంత ప్రజాదరణ కలిగిన క్రీడ ఫుట్బాల్, ప్రపంచవ్యాప్తంగా ఈ క్రీడకు చాలామంది ఉత్సాహం చూపుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో పాఠశాలలకు చెందినటువంటి విద్యార్థిని జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించాలన్నారు. వివిధ స్థాయిలో నిర్వహింపబడేటువంటి వివిధ పోటీలలో సైతం పాల్గొన్నందుకు ప్రోత్సాహం అందించడంతోపాటు తగినటువంటి సహకారాన్ని అందించాలని చెప్పారు. ఈ విధంగా విద్యార్థులు వారికి ఇష్టమైన రంగాల్లో ఎంపిక చేసుకొని విజయం తప్పనిసరిగా సాధిస్తారని అభిప్రాయపడ్డారు. పాఠశాలలో విద్యార్థులకు ప్రాథమిక పోటీ నిర్వహించి చక్కటి ప్రతిభ కనబరిచిన వారిని వివిధ పోటీలకు ఎంపిక చేస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహింపబడినటువంటి ఎస్జీఎఫ్ అండర్ 17 రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి ఎ.సహస్ర( 9వ తరగతి) అత్యుత్తమ ప్రదర్శన కనబరచడమే కాకుండా త్వరలో నిర్వహించబోయే జాతీయ స్థాయి పోటీలకు సైతం అర్హత సాధించినదని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సంరక్షణ చర్యలు తీసుకోవాలిమున్సిపల్ వెటర్నరీ డాక్టర్

కరీంనగర్ కార్పొరేషన్, (ప్రభాతవార్త):

కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశాల మేరకు సానిటేషన్,పశు సంరక్షణ విభాగము అధికారులు గురువారం జరిపిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా 56 డివిజన్ భాగ్యనగర్ పరిసర



ప్రాంతాలలో యధేచ్ఛగా వదిలి వేయబడిన 13 ఆవులను అధికారులు ఆధీనములోకి తీసుకోవడం జరిగిందని మున్సిపల్ కార్పొరేషన్ వెటర్నరీ అధికారి డా. వై. దుర్గా ప్రసాద్ రెడ్డి తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం నగర పాలక సంస్థ, కరీంనగర్ పరిధిలో పశుపోషకులకు, పశువుల సంరక్షణా చర్యలో భాగంగా సూచనలు జారి చేయడం జరిగిందన్నారు. సూచనలు పట్టించుకొని సదరు యాజమానులకు, పోషకులకు జరిమానా విధించి పశువులను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రహదారులపై వదిలి వేయబడిన పశువుల సంరక్షణ చర్యలు తీసుకోకపోతే, తెలంగాణ మున్సిపల్ చట్టం 2019, జంతు క్రూరత్వ నిరోధక చట్టం 1960 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## నేటి నుంచి మహాత్మ నగర్ లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవాలు ....

తిమ్మాపూర్, (ప్రభాత వార్త):

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లో (ఎల్ ఎం డి) నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు శుక్రవారం నుండి ప్రారంభమవుతాయని దేవాలయ కమిటీ నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలియజేశారు. నవంబర్ 21, 22 23 వ తేదీ ల్లో దేవాలయ ప్రతిష్టా మహోత్సవ వేడుకలు , పూజ కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. దేవాలయ స్థాపనలో భాగంగా శ్రీ శ్రీ హరి హర పుత్ర ధర్మ శాస్త్రా (అయ్యప్పస్వామి), గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ దేవత విగ్రహాల ప్రతిష్ట లతోపాటు శిఖరధ్వజ , మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడానికి తగిన ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరుపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి కరకమలములతో యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, మహా కుంభాభిషేక కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలకు హాజరయ్యే సమస్త భక్తులు, అయ్యప్ప స్వాములకు ఏలాంటి అసౌకర్యం , ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు చేపట్టినట్లు దేవాలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజు అన్నప్రసాద వితరణ ఉంటుందని చెప్పారు. హిందూ బంధువులు, అయ్యప్ప భక్తులు ప్రతి ఒక్కరూ ఇట్టి దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకల్లో పాల్గొని , శ్రీఅయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.





## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

### సకల హంగులతో గ్రంథాలయాలు 24 గంటలు అందుబాటులో రీడింగ్ రూమ్చైర్మెన్ సత్తు మల్లేశం

కరీంనగర్ కల్చరల్,(ప్రభాతవార్త):

జిల్లాలోని అన్ని గ్రంథాలయాలలో పాఠకులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు మల్లేశం అన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో రీడింగ్ హాల్స్ 24 గంటలు అందుబాటులో ఉందని, అవకాశాన్ని అందరు వినియోగించుకోవాలని కోరారు. గత వారం రోజులుగా జరుగుతున్న జాతీయ గ్రంథాలయ వారోత్స



వాల ముగింపు సభ గురువారం అట్టహాసంగా ముగిసాయి... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠకులకు కావలసిన పోటీ పరీక్షల పుస్తకములు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం వినియోగించుకొని 174 మంది పాఠకులు వివిధ స్థాయి ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని తెలిపారు. మరింత మంది అతి కొద్ది రోజుల్లోనే తమ కలలను నెరవేర్చుకునే దిశగా అడుగులు వేస్తున్నారని, ఇది చాలా సంతోషకరమైనదన్నారు... పాఠకులకు కావలసిన అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. మరిన్ని సౌకర్యాలు కూడా సమకూర్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు... ప్రత్యేక అతిథిగా హాజరైన టి.యన్.జి.ఓ. జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయంలో చదువుకొని 174 మంది ఉద్యోగాలు పొందడం చాలా గర్వకారణమని అన్నారు. పాఠకుల కొరకు అవసరమైన ఎటువంటి సహాయం కావాలన్న అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రతిష్టాత్మక "2025 సం.దాశరథి సాహితీ పురస్కార" గ్రహీత రచయిత,కాలమిస్ట్ అన్నవరం దేవేందర్ ,గ్రంథాలయ సంస్థ అధికారులు, టి.యన్.జి.ఓ. నాయకులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా అస్మిత పోటీలకు రిజిస్టర్ చేసుకోవాలి

కరీంనగర్ స్పోర్ట్స్,(ప్రభాతవార్త):

కరీంనగర్లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో అస్మిత లీగ్ –2025 అథ్లెటిక్ పోటీలను కరీంనగర్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్లో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్ సంఘం అధ్యక్షుడు నందెల్లి మహిపాల్ ఒక ప్రకటనలో గురువారం పేర్కొన్నారు. అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, అథ్లెటిక్ అసోసియేషన్ కరీంనగర్ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అండర్ 14, 16 విభాగాల్లో బాలికలకు మాత్రమే నిర్వహిస్తున్నట్లు క్రీడాకారులు తప్పనిసరిగా మున్సిపల్, రెవెన్యూ జారీ చేసినటువంటి ఒరిజినల్ డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ తో హాజరుకావాలని పేర్కొన్నారు. పోటీలకు ప్రవేశ రుసుము ఉండదని, అస్మిత ఖేలో ఇండియా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఎన్ఎస్ఆర్ఎస్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఐడి పొంది ఉండాలన్నారు. ఒక క్రీడాకారిణి ఒక ఈవెంట్లో పాల్గొనేందుకు అర్హులని, క్రీడాకారులు అర్హత గల పత్రాలతో ఉదయం 8 గంటలకు క్రీడా పాఠశాలలో రిపోర్టు చేయాలన్నారు.

## ఆపరేషన్ ఖగార్ పేరుతో బిజెపి అరాచక పాలన

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**
ఆపరేషన్ ఖగార్ పేరుతో బిజెపి ప్రభుత్వం అరాచక పాలన చేస్తూ ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా విస్మరించిందని, మావోయిస్టు నేత హిడ్మా ఎన్ కౌంటర్ బూటకం అని టిపిసిసి ఎస్సీ డిపార్ట్ మెంట్ అట్రాసిటి రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ కేంద్ర కమిటి సభ్యుడికి తనతో అడివిలో రక్షణగా ఉండవలసిన వారు 28 మంది మావోయిస్టులు విజయవాడ నగరంలో ఒక ఇంట్లో ఎలా దొరుకుతారని అన్నారు. హిడ్మా తో పాటు అందరు దొరికారు కానీ హిడ్మాను, వారి భార్యను, ఇంకో ముగ్గురిని మాత్రమే హింసించి చంపారని అన్నారు.



ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన కేంద్ర ప్రభుత్వమే చీకటి పాలన చేస్తుంటే ఎవరు కాపాడుతారని అన్నారు. పీడిత ప్రజల కోసం, గిరిజన, హరిజనుల కోసం, వారికి కనీస కూడు, గుడ్డ, నీడ కావాలని గత 20 సంవత్సరాల నుండి పోరాటం చేస్తుంటే ఆ సమస్యను అమిత్ షా, మోడీ లాంటివారు పరిష్కరించకుండా ఆ సమస్య పై పోరాడుతున్న వారిని చంపుతామంటే ఇదేమి పాలన అని అన్నారు. కేంద్ర కమిటి సభ్యులు హిడ్మా ను కావాలనే పట్టుకొని హింసించి చంపారని, ఇది బిజెపి ప్రభుత్వానికి, పీడిత ప్రజల కోసం పని చేసిన వారిని కాపాడవలసిన బాధ్యత కూడా కేంద్ర ప్రభుత్వం మీద ఉందని, ఒకవైపు లొంగిపోవడానికి వచ్చినా కూడా వారిని చంపడం బిజెపి కిరాతక పాలనకు నిదర్శనం అన్నారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**
మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల (ఎంజెపి) కమలాపూర్, కాలేజ్ లో గురువారం గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో



గ్రంథ పాలకురాలు జి. సంధ్యారాణి ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన జరిగింది. పాఠశాల ప్రిన్సిపల్ వి. సౌజన్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థినీలు అంతా తప్పకుండా ప్రతిరోజు కొంత సమయం పుస్తక పఠనం కోసం కేటాయించాలని, దీని ద్వారా మన చదువుకు, నిత్య జీవితానికి, వ్యక్తిగత అంశాలకు ఉపయోగపడే ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవచ్చని, తద్వారా జ్ఞానమును, విజ్ఞానమును పొందవచ్చని సూచించారు. లెక్చరర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పుస్తక పఠనం యొక్క ప్రాముఖ్యతను, విద్యార్థినిల జీవితంలో గ్రంథాలయం యొక్క పాత్రను గురించి ప్రిన్సిపల్ వి. సౌజన్య వివరించారు.

## వీణవంక మండలంలో ఈటల పర్యటన

### -- పలు కుటుంబాలకు పరామర్శ

**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలంలో గురువారం మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఈటల మండలంలోని ఎలబాక గ్రామంలో ఇటీవల తాటి చెట్టు ప్రమాదంలో మృతి చెందిన



నల్లగొని కొమురయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతే కాకుండా మండలంలోని గంగారం, శ్రీరాములపేట, వీణవంక గ్రామాల్లో పలు కుటుంబాలను పరామర్శించారు. కాగా పోతిరెడ్డిపల్లి గ్రామంలో ముదిరాజ్ కులస్థులు నిర్మించుకునే పెద్దమ్మ గుడి స్థలాన్ని పరిశీలించి ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ, బిజెపి నియోజకవర్గ ఇంచార్జి మాడ గౌతం రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీరామ్ శ్యామ్, మాజీ సర్పంచులు ఎనగంటి విజయ శ్రీనివాస్, జ్యోతి సురేందర్ రెడ్డి, నేతలు జీడి మల్లేష్, మోటం వెంకటేష్, రాయిశెట్టి కుమార్, మాజీ ఎంపిటిసి ఐలవేని పద్మ కుమార్, అప్పని కొమురయ్యతో పాటు ఉన్నారు.

## ఇంటికి ఎదురుగా మిషన్ భగరథ గేట్ వాల్

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**
మిషన్ భగీరథ గేట్ వాల్ ఇంటి ముందు ఉండటం తో నిత్యం ఇబ్బంది పడుతున్నామని చిగురుమామిడి మండలం అంటకాలపల్లి (రామంచ) గ్రామానికి చెందిన వెల్దండి సత్యనారాయణ ప్రభాత వార్త ద్వారా ఆరోపిస్తున్నాడు. ఇంటి గేట్ కు ఎదురుగా భగీరథ గేట్ వాల్ ఉండటం వలన నిత్యం ఇంటిలోకి వెళ్ళటం కష్టంగా ఉన్నదని, గతం లో చాలా సార్లు మిషన్ భగీ రథ అధికారులకు చెప్పినా ఫలితం లేదని, వ్యవసాయ పంట ద్వారా వచ్చే ధాన్యాన్ని ఇంటిలోకి ట్రాక్టర్ ద్వారా తరలించటానికి మార్గం లేదని బాధితుడు వాపోతున్నాడు. ఇట్టి సమస్య ను తక్షణమే పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్ ను సత్యనారాయణ కోరుతున్నారు. ఇట్టి గేట్ వాల్ గేట్ కు అడ్డంగా ఉండటం తో బాటు దాని నుండి నిత్యం నీరు కారుతూ ఇంటిముందు బురద అవుతుందని అంటున్నాడు.



# హుజూరాబాద్ వార్త

## బీమా డబ్బుల కోసం...దుకాణం తగలబెట్టుకున్న వ్యాపారివాస్తవం వెలికితీసిన ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**
నగరంలోని కోర్టు చౌరస్తాలో గల మహాలక్ష్మి ్మ ఫ్యాషన్ మాల్ లో జరిగిన అగ్నిప్రమాదం కేసును త్రీ టౌన్ పోలీసులు ఛేదించారు. ఇది ప్రమాదవశాత్తు జరిగింది కాదని, ఇన్సూరెన్స్ డబ్బుల కోసం యజమానే



ఉద్దేశపూర్వకంగా చేసిన పని అని పోలీసులు తేల్చారు. షాపు యజమాని సంగం రాజేశ్ వ్యాపారంలో నష్టాలు రావడం, అప్పుల బాధ ఎక్కువ కావడంతో ఇన్సూరెన్స్ డబ్బులు క్లెయిమ్ చేసి బయటపడాలని పథకం వేశాడు. ఇందులో భాగంగా తన వద్ద పనిచేసే రాకేశ్, మధు లతో కలిసి కుట్ర పన్నాడు. ఘటనకు ముందు షాపులోని విలువైన బట్టలను రహస్యంగా తరలించి, అనంతరం పెట్రోల్ పోసి షాపుకు నిప్పంటించారు. అనంతరం ఏమీ తెలియనట్లు రాజేశ్ డయల్ 100కు ఫోన్ చేసి ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి అనుమానాలు రావడంతో లోతుగా దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు లోతుగా విచారణ జరిపి, సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించారు. నేరానికి వాడిన పెట్రోల్ బాటిల్, సెల్ ఫోన్ మరియు తరలించిన బట్టలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులైసంగం రాజేశ్ (షాపు యజమాని)రాకేశ్ (వర్కర్)మధు (గుమస్తా) లను అరెస్ట్ చేసినట్లు ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బాలల హక్కుల దినోత్సవం

**మానకొండూర్, ప్రభాతవార్త :**
మానకొండూర్ మండలంలోని వెల్ది గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రా పెల్లి శ్రీనివాస్, విశ్రాంతి ఉద్యోగి పురుషోత్తం మాట్లాడుతూ.. 1989 నవంబర్ 20 న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ బాలల హక్కుల ప్రకటన జారీ చేసినందుకుగాను, ఆ తేదీన ప్రపంచ బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుం దన్నారు. బాలల హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరంఅంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా బాలల హక్కుల ప్రతిజ్ఞ చేపట్టారు. 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి బోధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకరయ్య, వనజ, సురేఖ, శంకరమ్మ, వనిత, మజహర్, వీణ, శ్రీనివాస్, రఘురాం శర్మ, హరిప్రియ, విద్యార్థులు పాల్గొన్నారు.



## పోస్టర్ ఆవిష్కరించిన ఎస్ఐ

**వీణవంక, ప్రభాత వార్త:**
ఈనెల 22న వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం హైదరాబాద్ లో జరిగే సమూహ యూత్ లిటరేచర్ ఫెస్టివల్ పోస్టర్ ను గురువారం వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి పోలీసు స్టేషన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని యువ రచయితలు, కవులు, కళాకారులు అందరూ ఈ సాహితోత్సవములో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, గాయకుడు దరిపెల్లి మురళి, కాంగ్రెస్ నేత రాజిరెడ్డి, మల్లేష్, వెంకట స్వామి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పథంలో రామగుండం



### యూరియా సరఫరా, రైతుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు

### రామగుండం కోనసీమ సుందరీకరణ, పునరుద్ధరణ పై భారీ ప్రాజెక్టులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని అన్ని మండలాలు వేగంగా అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ తెలిపారు. అంతర్గాం మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రాంతీయ అభివృద్ధి, రైతుల సంక్షేమం, మహిళల శ్రేయస్సు, దేవాలయాల నిర్మాణం వంటి అంశాలపై పలు కీలక నిర్ణయాలను వెల్లడించారు.

### రైతుల కోసం ప్రత్యేక చర్యలు

రామగుండం పరిధిలో యూరియా కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకున్నామని రాజ్ ఠాకూర్ చెప్పారు. "ప్రతి మండలానికి ఒకటే కాదు, రెండు లారీలు యూరియా పంపిణీ చేసాము. కేంద్ర ప్రభుత్వం నిరక్ష్యం చేసినా, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఈ సమస్యను పరిష్కరించగలిగాము" అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ సౌకర్యం వల్ల రైతుల జీవితాల్లో కొత్త ఊపిరి నింపినట్లు అభిప్రాయపడ్డారు. "ఇప్పుడు ప్రతి చేను నీళ్లతో పుష్కలంగా ఉంది" అని రైతుల ఉత్సాహాన్ని వివరించారు. అభివృద్ధి పనులకు ఊపందుమండలాల్లో రోడ్లు, లైట్లు, బ్రిడ్జిలు, డ్రెయిన్లు వంటి మౌలిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అంతర్గాం–గోలివాడ రహదారి పనులు పూర్తి దశలో ఉన్నాయని, బుగ్గ రోడ్ నుండి గోదావరి వరకు రూ.50 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. అలాగే ఎలకలపల్లి !!ఎఫ్సీఐ మార్గానికి రూ.25 కోట్ల నిధులు కేటాయించి పనులు చేపట్టామని పేర్కొన్నారు. "త్వరలో గోదావరిఖని కిఎక్కడి నుంచి అయినా 15–20 నిమిషాల్లో చేరే సౌకర్యం కలుగుతుంది" అన్నారు.

### ఆలయాలు, ఇతర మత స్థలాల అభివృద్ధి

ఎల్లంపల్లి గంగాదేవి ఆలయం, ముర్మూర్‌లో శివాలయం, పాలకుర్తి మండల పరిధిలో అమ్మవారి దేవాలయాలు, రామాలయాలు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. "వెంనూరులో కొత్త దేవాలయం నిర్మిస్తుండగా, ఇతర మతస్థులకు మసీద్, ఈద్గా నిర్మాణం కూడా చేపట్టాం" అన్నారు.

### కోనసీమలా రామగుండం అభివృద్ధి

రామగుండంను కోనసీమలా సుందరంగా తీర్చిదిద్దుతాం" అని రాజ్ ఠాకూర్ అన్నారు. మేడిపల్లిలో 500 మెగావాట్ల పంపింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. సంక్షేమం, మహిళల అభివృద్ధిపై దృష్టిమహిళా సంఘాల కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సు కేటాయించామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలతో అభివృద్ధి ప్రణాళికలను అమలు చేస్తోందని తెలిపారు. "ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం, ఉచిత విద్యుత్, గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నాం. గత పదేళ్లలో ఒక పేదవాడికైనా డబుల్ బెడ్రూం ఇచ్చారా? ఇప్పుడు ప్రతి అర్హుడికి అందిస్తున్నాం" అంటూ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్మశాన వాటికలో కనీస వసతులు లేక ప్రజలకు ఇబ్బందులు

### బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



గోదావరిఖని గంగానగర్‌లోని జనగామ శ్మశాన వాటికలో కనీస వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. శ్మశాన వాటిక వద్ద ప్రజలకి వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ బిజెపి జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య ఆధ్వర్యంలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ ఇటీవలి కాలంలో అంతిమ యాత్ర అనంతరం శ్మశాన వాటిక వద్ద దహన కార్యక్రమాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు, కనీస వసతులు లేకపోవడంతో అనేక అవస్తలు పడుతున్నారని అన్నారు. స్మశాన వాటికలో నీటి సదుపాయం, 1లైటింగ్ వ్యవస్థ, స్నానపు గదులు, మంచినీటి సౌకర్యం, రోడ్డు వసతులు వెంటనే కల్పించాలని అధికారులను డిమాండ్ చేశారు. గతంలో రామగుండం కార్పొరేషన్‌లో ఒక రూపాయికి దహన కార్యక్రమాలు చేయబడేవని, అయితే ఇప్పుడు ఆ సేవను నిలిపివేయడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోందని తెలిపారు. కూల్చివేతలే ఎజెండాగా పెట్టుకున్న రామగుండం ఎమ్మెల్యే ప్రజల ప్రాథమిక సమస్యలపై దృష్టి పెట్టి, ముఖ్యంగా స్మశాన వాటికలో అవసరమైన అన్ని వసతులు వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముసుకుల భాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, ఊరగొండ అపర్ణ, బోడకుంటి సుభాష్, నాయకులు పిడుగు కృష్ణ, గోగుల రవీందర్ రెడ్డి, సిలువేరి అంజి, కోడూరు రమేష్, మచ్చ విశ్వాస్, పాకాల నరసింహారెడ్డి, ఇరుగురాల శివకుమార్, ఈదునూరి చిరంజీవి, మామిడి వీరేశం, గంగరాజు, దండు పవన్ సాయి, జక్కుల పద్మ, జక్కుల ప్రవీణ్, ఏరుకొండ తిరుపతి, బియ్యాల మహేందర్, బంగారి సునీల్, మాడ ప్రభాకర్ రెడ్డి, ఇప్ప నరసింహులు, బుంగ మహేష్, అందే రాజకుమార్ చారి, రఘు, సురేష్, ఆర్కుటి రమాకాంత్, తిరుపతి, పల్లికొండ సాగర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అభివృద్ధికి పాటు పడాలి

### ఓసిపి 3 ప్రాజెక్ట్ మేనేజర్ భారత్ కుమార్

### 5గురు బదిలీ వర్కర్లకు జనరల్ ఆసిస్టెంట్లు ఉత్తర్వులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



అంతర్గతంగా వచ్చే అవకాశాలను సద్వినియోగపరుచుకొని సింగరేణి అభివృద్ధికి పాటుపడాలని, తద్వారా కుటుంబంలో కూడా ఆర్థికంగా, సామాజికంగా స్దిరత్వం పొందాలని ఓసిపి 3 ప్రాజెక్ట్ మేనేజర్ భారత్ కుమార్ హితవు పలికారు. గత సంవత్సరం అండర్ గ్రౌండ్‌లో 190, సర్ఫేస్‌లో 240 పూర్తి చేసుకున్న బదిలీ వర్కర్లకు జనరల్ ఆసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించి సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా ఆర్జీ 1 ఏరియాలోని ఓసిపి 3 పని చేస్తున్న 5గురు ఫీమేల్ బదిలీ వర్కర్‌లకు జనరల్ అసిస్టెంట్ నియామక పత్రాలు జారీ కాగా, మేనేజర్ కార్యాలయంలో గని మేనేజర్ భారత్ కుమార్, ఫిట్ సెక్రెటరీ మహేందర్, సంక్షేమాధికారులు సాయికృష్ణ, అజీజ్‌లు అందజేసి, అభినందించారు. క్రమశిక్షణతో, నిబద్ధత, సమగ్రత, అప్రమత్తతతో, ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సింగరేణి పురోగతికి పాటుపడాలని వారికి సూచించారు.

# ఓసిపి I ప్రైవేట్ డ్రైవర్‌కు అండగా నిలిచిన ఉద్యోగులు

### రూ.45,400 ఆర్థిక సహాయం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఓసిపి 1 ప్రైవేట్ డ్రైవర్ వేగోలపు శ్రీనివాస్ గత నెలలో రోడ్డు ప్రమాదానికి గురై కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అదేవిధంగా కిడ్నీ వ్యాధితో డయాలసిస్ చేయించుకుంటున్నాడు. వారి కుటుంబ ధీన స్థితిని తెలుసుకున్న ఓసిపి 1 సిరిలే ఉద్యోగులు రూ.34,700, సర్వే డిపార్ట్మెంట్ ఉద్యోగులు రూ.10,700 మొత్తం రూ.45,400 జమా చేసి శ్రీనివాస్ భార్య లావణ్యకు ఓసిపి 1 ఆపరేషన్స్ సైట్ ఆఫీస్ వద్ద గని మేనేజర్ రావుల పాపయ్య, సీరిలే షిఫ్ట్ ఇన్‌చార్జ్ వినాయక్, సర్వే అధికారి ఫణింద్ర,



సంక్షేమ అధికారి కోక సాయి స్వరూప్, కార్మిక యూనియన్ నాయకులు గడ్డం తిరుపతి యాదవ్, దుగ్యాల తిరుపతి రావులు ఉద్యోగుల సమక్షంలో అందజేశారు. మిగతా ఉద్యోగులు కూడా ముందుకు వచ్చి శ్రీనివాస్‌కు, ఆయన కుటుంబానికి చేయూతనివ్వాలని గని మేనేజర్ రావు పాపయ్య కోరారు.

# పెద్దపల్లి వార్త

# ఆటో డ్రైవర్ అస్లాం కుటుంబానికి హరీష్ రెడ్డి ఫౌండేషన్ చేయూత

గోదావరిఖని ,ప్రభాతవార్త:



గోదావరిఖని రామగుండం కార్పొరేషన్ పరిధిలోని మల్లికార్జున నగర్‌కి చెందిన ఆటో డ్రైవర్ అస్లాం జీవనోపాధి అయిన ఆటో ప్రమాదవశాత్తు అగ్ని అవాంఛనీయంగా దగ్ధమవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వ్యాల హరీష్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల హరీష్ రెడ్డి ముందుకు వచ్చి అస్లాం కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. అతను మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గ పరిధిలోని ఆటో డ్రైవర్లు ఏవైనా ఆపదలు ఎదుర్కొన్నా వారిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం" అన్నారు. రెండు సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు నెలకు రూ .12,000 అందిస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చలేదని విచారం వ్యక్తం చేశారు. చాలా మంది ఆటో డ్రైవర్లు గిరాకీ లేక ఇబ్బందులు పడుతూ కుటుంబాలను పోషించలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. హరీష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు సుమారు పది మందికిపైగా ఆటో డ్రైవర్లకు పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేసినట్టు తెలిపారు. ఆటో డ్రైవర్లకు ఏవైనా ఆపదలు ఎదురైనా, అకాల మరణం జరిగినా తమ ఫౌండేషన్ సాయం చేసేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండి జాహిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, మెరుగు చంద్రమౌళి, కృష్ణ స్వామి, బూరుగు వంశీ కృష్ణ, నడిపెల్లి సాయి, బోట్ల పోషం, ఆటో యూనియన్ నాయకులు కడారి శ్రీహరి, అనూభాయ్, ఎలకపల్లి అంజయ్యా, మధు, బండి రాజు, మైనార్టీ నాయకులు ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

గోదావరిఖని ,ప్రభాతవార్త:



అంతర్గాం మండలంలోని ఎగ్లాస్‌పూర్ గ్రామానికి చెందిన రైతు, కారోబార్ తూడూరి శ్రీనివాస్ గౌడ్ ఇటీవల మరణించిన నేపథ్యంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గురువారం వారి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా మరణించిన శ్రీనివాస్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి, తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు తోడుగా ఉన్నారు

# అక్రమ కట్టడాలను తొలగించాలి

138 సర్వే నెంబర్ 20 గుంటల భూమికి
యాజమాన్య హక్కులు ఇప్పటికీ లేవు
యజమాన్య హక్కులు లేకుండానే భూ విక్రయాలు చేయడం
ఎంతవరకు సమంజసం
భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన కమిషన ర్ ల పై
చర్యలు తీసుకోవాలి
మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** పట్టణంలోని 138వ సర్వే నెంబర్ 20 గుంటల భూమికి ఎలాంటి యాజమాన్య హక్కులు లేకుండానే భవన నిర్మాణాలు చేపట్టడం ఎంతవరకు సమంజసమని వాటిని వెంటనే తొల గించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ లో గురువారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ... మున్సిపల్ అధికారులు జగిత్యాల పట్టణంలోని జంబిగద్దె ప్రాంతంలో సామాన్య ప్రజలు అక్రమ కట్టడాలు చేపట్టారు అని తొలగించడానికి వెళ్తారు ఇతర ప్రాంతాలలో నిర్మించిన కట్టడాలు తొలగించ కాపోవడం ఎంతవరకు సమంజసం అన్నారుకానీ మున్సిపల్ అధికారులకు జగిత్యాల పట్టణంలోని యావర్ రోడ్ పైన నిర్మాణం చేసిన అక్రమ కట్టడాలు కనిపించడం లేదా ఎందుకు తొలగించడానికి వెళ్లరు సామాన్యులు మాత్రమే కనిపిస్తార అక్రమదారులు కనిపించర అని పేర్కొన్నారుమున్సిపల్ అధికారులు పేద ప్రజలను ఒకరకంగా ధనవంతులను ఒక రకంగా చూడవద్దని చట్టం ముందు అందరూ సమానులేనని అక్రమ నిర్మాణాలు ఎవరు నిర్మించిన వాటిని తొలగించాలని పేర్కొన్నారుజగిత్యాల పట్టణానికి సంబంధించి మున్సిపాలిటీకి చెందిన సర్వేనెంబర్ 138 లో గల భూమి 1952 సంవత్సరంలో పెట్రోల్ డీజిల్ కిరోసిన్ అవుట్ లెట్ ఏర్పాటు కోసం మాత్రమే 20 గుంటల భూమి దారం వీర మల్లయ్య కు మున్సిపల్ నుండి కేటాయించారు అన్నారు. కానీ ఆ స్థలాన్ని అవుట్ లెట్ కోసం కాకుండా ఇతర వాణిజ్య అవసరాలకు వినియోగించడం చట్టాన్ని ఉల్లంఘించడం అవుతుందనీ అన్నారు ఆ స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు 2004 సంవత్సరంలో అప్పటి మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసింది. దీంతో ఆక్రమణదారులు హైకోర్టులో రిట్ పిటిషన్లు వేశారు అన్నారు విచారణ జరిపిన న్యాయస్థానం 2008లో తీర్పును ఇస్తూ ఆక్రమణదారులు యాజమాన్య హక్కులు నిరూపించుకోవాల్సిందిగా సూచించింది అన్నారు కానీ ఆ తర్వాత అక్రమణదారులు యాజమాన్య హక్కులకై కోర్టును ఆశ్రయించలేదు ఎందుకని ప్రశ్నించారుకిబాల అని పేర్కొనబడే ఒక డాక్యుమెంట్ జిరాక్స్ కాపీని మాత్రమే కోర్టు ముందు ఉంచారు అన్నారు కిబాల అనేది సృష్టించబడిన డాక్యుమెంటా? వ్యాలిడిటీ ఏంటి.. కిబాల అనేది కొన్ని కండిషన్స్ ఆధారంగా ల్యాండ్ అసైన్ చేస్తూ ఇచ్చిన డాకుమెంట్ మాత్రమే ఇదే విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాను. సదరు సర్వేనెంబర్ లోని అన్యాక్రాంతానికి గురైన భూమి విషయంలో కలెక్టర్ ఎంక్వయిరీ వేశారు అన్నారు బుధవారం జిల్లా కలెక్టర్ కలిసిన సందర్భంగా మున్సిపల్ భూమి తిరిగి వెనక్కి తీసుకోవడంలో లీగల్ ఒపీనియన్ తీసుకుంటున్నట్లుగా చెప్పినట్టు పేర్కొన్నారు. 2008లో డివిజన్ బెంచ్ తీర్పు ఆధారంగా ఆక్రమణదారులు కోర్టులో యాజమాన్య హక్కులు నిరూపించుకోవాల్సి ఉంది ఇప్పటివరకు నిరూపించుకోకపోవడం ఏమి టనీ పేర్కొన్నారు కానీ కోర్టును ఆశ్రయించకుండానే 2008 తర్వాత అదే స్థలంలో మరికొన్ని వాణిజ్య నిర్మాణాలను చేపట్టారు. నివాసస్థలంగా పేర్కొంటూ తీసుకున్న అనుమతులు ఉల్లంఘించి కమర్షియల్ నిర్మాణాలు చేశారు అన్నారు. డివిజన్ బెంచ్ యాజమాన్య హక్కులను కల్పించలేదు. కేవలం అక్కడ ఉన్న నిర్మాణాలను తొలగించవద్దని మాత్రమే సూచించింది. అంతేకాని కొత్త నిర్మాణాలను చేపట్టాలని చెప్పలేదు ఎందుకు నిర్మించారో తెలపాలన్నారు యాజమాన్య హక్కులు నిరూపించుకోకుండా నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన కమిషనర్ల పై చర్యలు తీసుకోవాల నీ ఒకవేళ వారు రిటైర్మెంట్ అయితే వారి బెనిఫిట్స్ నిలుపుదల చేయాలని పేర్కొన్నారు యావర్ రోడ్డు విస్తరణకు ప్రధాన అడ్డంకిగా మారిన అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన ఈ నిర్మాణాలను తొలగించాల్సిందిగా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్న జీవన్ రెడ్డి ఆక్రమణకు గురైన మున్సిపల్ భూమి తిరిగి స్వాధీనం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ పొలాస నందయ్య దుర్గయ్య చలిగల్ రాజేందర్ మన్సూర్ గాజుల రాజేందర్ కొత్త మోహన్ సురేందర్ రాధా కిషన్ రావు చాంద్ పాషా రఘువీర్ గౌడ్ స్వామి రెడ్డి మధు గౌడ్ బ్రదర్ పాల్గొన్నారు

# కేటీఆర్ పై కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలు అర్ధరహితం

మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్



**చొప్పదండి ప్రభాతవార్త,** కేటీఆర్‌పై కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అర్థరహితమని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విమర్శించారు. ఫార్ములా- ఈఈవెంట్‌కు సంబం ధించిన కేసులను కాంగ్రెస్ నాయకులు ఉద్దేశ పూర్వకంగా ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. ఫార్ములాఈ రేస్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు పారదర్శకంగా ఉన్నాయని, వాటిలో ఎలాంటి అవకతవకలు లేవని స్పష్టం చేశారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచడానికే ఫార్ములా-ఈరేస్ నిర్వహించబడిందని, దానికి అంతర్జాతీయ గుర్తింపు వచ్చిందని గుర్తుచేశారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఈ విషయాన్ని రాజకీయ ప్రత్యర్థులపై దుష్ప్రచారానికి ఉపయోగిస్తున్నందుకు ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయాలను ఇప్పుడు వక్రీకరించడం ప్రజలకు మోసం చేయడ ‘మేనని సుంకె రవిశంకర్ అన్నారు.. కేటీఆర్‌పై పెట్టిన కేసులు పూర్తిగా రాజకీయ ప్రతీకారమే అని, పరిశీలన పూర్తయ్యాక నిజం బయటికొస్తుందని ఆయన అన్నారు.

# పుస్తక పఠనంతో విజ్ఞాన అభివృద్ధి

గురుకుల ప్రిన్సిపల్ ఎల్ స్వాతి



**చొప్పదండి ప్రభాతవార్త,** పుస్తక పఠనంతో విద్యార్థులకు విజ్ఞాన అభివృద్ధి జరుగుతుందని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎల్ స్వాతి అన్నారు ఈ మేరకు గురుకుల పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు ప్రతి విద్యార్థి పుస్తకపట్టణంపై మక్కువ ను పెంచుకోవాలని సూచించారు చినిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో అని ఆనాడే పేర్కొన్నారని తెలిపారు ప్రతి విద్యార్థి గ్రంథాలయాన్ని సందర్శించి విజ్ఞానాన్ని పెంపు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు టీ స్వప్న పి దీప్తి లైబ్రేరియన్ శ్రీలక్ష్మి పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వం కలిసిన ఇండియన్ యూత్ కాంగ్రెస్ నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం కలిసిన ఇండియన్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ రోశినీ జైస్వాల్,తెలంగాణ జనరల్ సెక్రెటరీ యూత్ కాంగ్రెస్ పీర్ మునీర్ అహ్మద్ జాబీర్ లు

# చొప్పదండి వార్త

# రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలి

మల్యాల, ప్రభాతవార్త



రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసుకుని అధిక దిగుబడులతో లాభాలు పొంద వచ్చునని వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు పేర్కొన్నారు, గురువారం మల్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు అవగాహన కల్పించారు, పంటల మార్పిడి లో భాగంగా రైతులు ఎటువంటి కోతుల బెడద లేకుండా అధిక దిగుబడుల తో లాభాలు వచ్చే ఆయిల్ ఫామ్ కు ప్రభుత్వం సబ్సిడీలు అందజేస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు, కార్యక్రమంలో తహసిల్దార్ వసంత ,వ్యవసాయ విస్తీర్ణ అధికారి గంగా లక్ష్మి ్మ, మల్యాల సింగిల్ విండో సీఈవో రుత్త శ్రీనివాస్, ఉద్యాన మార్కెటింగ్, ఫీల్డ్ ఆఫీసర్ లక్ష ్మణ్, అనిల్ కుమార్ పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త,



ఈనెల 22 నుండి నల్గొండ లో జరిగే ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి నెట్ బాల్ (అండర్ 17 ఇయర్స్) విభాగంలో పాల్గొనే ఉమ్మడి కరీంనగర్ జట్టుకు పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత బాలురు పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. విద్యార్థులు టీ తరుణ్, యు వినీత్,సిహెచ్ కృష్ణ,పి అక్షయ, బి శ్రీదేవి (9వ తరగతి ) లు ఎంపికయ్యారని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎండి జలీల్ తెలిపారు . ఈ నెల12తేదీన జగిత్యాల లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి నెట్ బాల్ పోటీలో చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి జలీల్ క్రీడాకారులను అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థులను శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ కె కృష్ణను అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీలో కూడా రాణించాలని ఆకాంక్షించారు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు

# రైతుల కష్టాలతో రాజకీయం

**పోడు భూముల పట్టాలు కోసమే కాంగ్రెస్ లోకి**

**వరి, మొక్కజొన్న ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి**

**సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి**

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండలం మానాల, గిరిజన తండా రైతులు పండించిన వరి, మొక్కజొన్న ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలనిబీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి డిమాండ్ చేశారు. గురువారం రుద్రంగి మండలం మానాల గ్రామంలో వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య,బీఆర్ఎస్ నాయకులతో కలిసి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగాపత్ తిరుపతి విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుల కష్టాలతో రాజకీయం. కాంగ్రెస్ లో చేరితేనే మక్కలు కొంటాం, పట్టాలు లేని పోడు భూములకు పట్టాలు ఇస్తామని చెబితేనే కాంగ్రెస్ పార్టీలో చేరారు.నెల రోజుల క్రితం ఫారెస్టు భూములను తొలగించి చదును చేసివిషయంలో అడవులను కాపాడాలని మానాల గ్రామస్తులంతా ఏకతాటిపైకి వచ్చి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించగా స్థానిక ఎన్నికల నేపథ్యంలో రాజకీలబ్ధి కోసమే గ్రామంలోని కుల సంఘాల మధ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కుట్రలు పన్ని రెండు కూల సంఘాల నాయకులు చేర్చుకోవడం జరిగిందన్నారు.గతంలో ఫారెస్టు భూములును కాపాడాలని చెప్పిన కాంగ్రెస్ నాయకులు ఫారెస్టు భూములను తొలగించి చదును చేసిన వారిపై కేసులను తీసివేస్తామని ప్రలోభాలకు గురి చేస్తూ వారిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరితేనే పోడు భూములకు పట్టాలు ఇస్తామని, వారి ధాన్యంమాత్రమే కొనుగోలు చేస్తామని తండాల్లో ప్రజలను కాంగ్రెస్ నాయకులు ప్రలోభాలకు



గురి చేస్తున్నారన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే ఉమ్మడి మానాల రైతులు అత్యధికంగా మొక్కజొన్న పంటను సాగు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో దాదాపు90 శాతం మంది గిరిజన రైతులకు కేసీఆర్ ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇచ్చి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ కారణంగాపోడు పట్టాల పంపిణీ నిలిచిపోయిందన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో వర్జినల్ పట్టాలు ఉన్న రైతుల నుండి మాత్రమే అధికారులు వరి, మొక్కజొన్నలుకొనుగోలు చేయకపోవడంతో రైతులు ధాన్యాన్ని రోడ్లపై ఆరబోసి పడిగాపులు కాస్తు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి రైతు పండించిన చివరి గింజనుప్రభుత్వం కొనుగోలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకునే పరిస్థితి లేదన్నారు. రెండు రోజులుగా మానాల గ్రామానికి వచ్చిన ప్రభుత్వ విప్ కు రోడ్లపై ఆరబోసి పడిగాపులు గాస్తున్న రైతుల కష్టాలు కనబడతలేవా అని ప్రశ్నించారు.అభివృద్ధి చేసి ప్రజలకు దగ్గర రావాలి తప్ప కేసులుతీసివేస్తామని చెప్పి పార్టీలోకి చేర్చుకోవడాన్ని మానాల ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు గుగులోత్ మోహన్, మంగిలాల్,రమణయ్య, బీఆర్ఎస్ నాయకులు సరేష్నాయక్. నాయిని రాజేశం, గజన్లాల్, భూమనాయక్, తిరుపతిలతో పాటు బీఆర్ఎస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

చందుర్తి, నవంబర్ : 20 ప్రభాతవార్త



రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అన్నారు. చందుర్తి మండలం మూడపల్లి,ఆశిరెడ్డిపల్లి, రామన్నపేట, చందుర్తి, మల్యాల, నర్సింగాపూర్, కిష్టంపేట్, జోగాపూర్, తిమ్మాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దళారులకు అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు మద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాలను ప్రారంబించామన్నారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2389, కామన్ రకానికి రూ.2369 నిర్ణయించిదని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు ధాన్యం విక్రయించవద్దని కోరారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయన వెంట ఆర్ఐ లు శ్రీనివాస్ మహేందర్ ఐకెపి సిబ్బంది ఉన్నారు.

## చేతిరాత పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**చందుర్తి నవంబరు20 ప్రభాతవార్త**

రాజన్న సిరిసిల్లజిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి చేతిరాత పోటీలో చందుర్తి మండలం, ఆశిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జిల్లా గ్రంథాలయ వారో త్సవాల్లో భాగంగా విద్యార్థులకు జిల్లా స్థాయిలో నిర్వహించిన చేతిరాత పోటీల్లో పాఠశాలకు చెందిన శ్రీనిత్, హర్షిత బహుమతులను అందుకు న్నట్లు ప్రధానోపాధ్యాయురాలు రజిత తెలిపారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ చేతుల మీదుగా బహుమతి అందు కున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపతి రమేష్, తిరుమల, అర్చిత, విద్యార్థులు పాల్గొన్నారు.



## మహిళా అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి

జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి

నారీ మహిళా ఆరోగ్య సంకల్పంలో భాగంగా

సానిటరీ న్యాప్ కిన్స్ పంపిణి.



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** రాష్ట్రంలోని మహిళ సోదరిమణుల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్రం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. ఇందిరా గాంధీ జన్మదినం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక భగినీ నివేదిత ఆశ్రమంలో ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కా లంబ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ఆదేశాల మేరకు నారీ మహిళా ఆరోగ్య సంకల్పం ప్రియదర్శిని ఉడాన్ ( సానిటరీ ) కార్యక్రమం లో భాగంగా బుధవారం ఆశ్రమ విద్యార్థులకు మహిళా కాంగ్రెస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సానిటరీ న్యాప్ కిన్స్ ని పంపిణి చేశారు. అనంతరం విజయలక్ష్మి మాట్లాడుతూ ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కా లంబా గారు మహిళా కాంగ్రెస్ సభ్యత్వం నమోదు ఏర్పాటు చేసి, తద్వారా వచ్చిన ఆదాయంతో ప్రియదర్శిని ఉడాన్ పేరుతో విద్యార్థులకు, మహిళలకు న్యాప్ కిన్స్ పంపిణి చెయ్యాలనే ఉద్దేశ్యంతో కార్యక్రమంకు శ్రీకారం చుట్టరన్నారు. ఈ సభ్యత్వం నమోదు లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందు వరుసలో నిలిచిందని, ఆ ఘనత రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు కే దక్కిందన్నారు. రాష్ట్రం లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చెయ్యడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, సబ్సిడీ సిలిండర్ లు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ లాంటి అనేక పథకాలను మహిళల ప్రయోజనార్థం అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా పక్షపాతిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు అనిత కాంగ్రెస్ నాయకురాలు రూప తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలు

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ పొలాస రోడ్డు మలుపు వద్ద గురువారం సాయంత్రం సమయంలో పొలాస నుండి లక్ష్మీపూర్ కు వస్తున్న అట్రోజ్ సంతోష్, అతని భార్యను స్కూల్ బస్సు ఢీకొన్న ఘటనలో ఇద్దరికీ గాయాలు అయ్యాయిగాయపడిన భార్యాభర్తలను స్థానికులు అంబులెన్స్లో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# వేములవాడ వార్త



## రాజన్న ఆలయ వసతి గదిలో నాగుపాము ప్రత్యక్షం

**భయాందోళనకు గురైన భద్రతా సిబ్బంది**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పార్వతిపురం వసతి గదిలో గురువారం సాయంత్రం నాగుపాము ప్రత్యక్షం అయింది. పార్వతిపురం వసతి గదులలోని రూమ్ నెంబర్ 13 తి వసతి గదిని డ్యూటీ పోలీసులకు ఆలయ అధికారులు కేటాయించారు.అయితే గురువారం సాయంత్రం రూమ్ లో నాగుపాము ప్రత్యక్షం కావడంతో అప్రమత్తమైన అధికారులు స్నేక్ క్యాచర్ కు సమాచారం ఇవ్వగా అతడు వచ్చి నాగుపాము ను పట్టుకొని పట్టణ శివారులోని నిర్మానుష్య ప్రాంతంలో వదిలి పెట్టాడు. పెద్ద ప్రమాదం తప్పడంతో ఆలయ అధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. పామును పట్టుకున్న స్నేక్ క్యాచార్ జగదీష్ ను పలువురు అభినందించారు.

## కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

వేములవాడ రూరల్, ప్రభాతవార్త



మండలాల్లో పరిశీల వేములవాడ రూరల్ ప్రభాతవార్త ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపల్లి వెంకటాంపల్లి, నమిలిగుండుపల్లి, గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. దళారులకు అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు మద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాలను ప్రారంబించామని వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2389, కామన్ రకానికి రూ.2369 నిర్ణయించిదని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు ధాన్యం విక్రయించవద్దని కోరారు.

## సనుగుల లో వెలగని వీధి దీపాలు

**చందుర్తి,నవంబరు 20: ప్రభాతవార్త**

చందుర్తి మండలం సనుగుల గ్రామంలో వీధి దీపాలు లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో ఇళ్లలో నుంచి బయటకు రావాలంటేనే కష్టంగా ఉందని గ్రామా ప్రజలు వాపోతున్నారు. రాత్రి సమయంలో ఇళ్లలో నుంచి బయటకు రావాలంటే తీవ్ర భయాందోళ చెందుతున్నట్లు చెప్పారు. విషపురుగులు ఎక్కువగా గ్రామంలోకి వస్తున్నట్లు చెబుతున్నారు.రెండు వారలుగా వీధి దీపాలు వెలగక రాత్రి వేళలో ఇబ్బందులు పడుతున్నమని ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైనా గ్రామ ప్రత్యేక అధికారి స్పందించి గ్రామంలోని 6,7వార్డులో వీధిదీపాలు ఏర్పాటు చేయాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# జ్ఞానాన్ని పెంచే వేదికలు గ్రంథాలయాలు

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

**రూ.1.50కోట్లతో గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



జ్ఞానాన్ని పెంచే వేదికలు గ్రంథాలయాలయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. డిఎంఎఫ్‌టి ద్వారా రూ.1.50 కోట్లతో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే విజయ రమణా రావు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావుని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ శాలువాతో సన్మానించి, అందెశ్రీ రచించిన నిప్పుల వాగు గ్రంథాన్ని బహుకరించారు. తదుపరి జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వారం రోజులపాటు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం గ్రంథాలయాలను పూర్తిగా విస్మరించిందని అన్నారు. వివిధ ప్రాంతాల ప్రజలు మైగ్రేట్ అయి, ఇక్కడే నివాసం ఏర్పాటు చేసుకోవడం వల్ల, దినదినం పెద్దపల్లి పట్టణ జనాభా పెరిగిపోతుందని తెలిపారు. 30, 40



సంవత్సరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి, జిల్లా కేంద్ర గ్రంథాలయానికి 12 గుంటల స్థలాన్ని కేటాయించి, ఒక 1.50కోట్ల రూపాయల డిఎంఎఫ్‌టి నిధులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. సంవత్సరంలోపు బిల్డింగ్ నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు. నేటి రీడరే రేపటి లీడర్ అని, విద్య అనేది గొప్ప ఆయుధమని అన్నారు. నిర్వీర్యం అయిన గ్రంథాలయ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు.

**తలదించుకొని చదివితేనే... తల ఎత్తుకునే స్థాయికి ఎదుగుతారు.**

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. గ్రంథాలయాల అభివృద్ధి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు ఎంతో కృషి చేస్తున్నారని, ఆయన కృషి ఫలితంగానే రూ.1.50కోట్లతో నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించుకుంటున్నామని తెలిపారు. గతంలో జిల్లా గ్రంథాలయంలో పాఠకులు అనేక ఇబ్బందులకు గురయ్యే వారని, వారి సమస్యలు పరిష్కరించేందుకు పెరిగిన పాఠకుల సంఖ్యను దృష్టి పెట్టుకొని గ్రంథాలయ భవన నిర్మాణం చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎంఈఓ సురేందర్ కుమార్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నుగిల్లా మల్లయ్య, జడల సురేందర్, కటికనపల్లి రవికుమార్, ఎరుకల రమేష్, భూషణవేన సురేష్ గౌడ్ తదితరులున్నారు.

# మంథని వార్త



## సోషల్ మీడియా లో కించ పరిచే పోస్ట్‌లు పెడితే చర్యలు తప్పవు :ఎస్ఐ రమేష్

మంథని రూరల్ ప్రభాతవార్త:



యువత సామాజిక మాధ్యమాల్లో బాధ్యతారహిత ప్రవర్తనపై చట్టపరమైన చర్యలు తీసుకొంటాం అని ఎస్ ఐ రమేష్ హెచ్చరించారు. సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు ఇరువర్గాలను రెచ్చగొట్టే విధంగా, రెండు వర్గాల మధ్య విభేదాలు తలెత్తేలా పోస్టులు, కామెంట్లు పెడుతున్నట్లు పోలీసులు దృష్టికి రావడం జరిగిందని, ఇటు వంటి చర్యలు ప్రజల ప్రశాంత జీవనానికి, శాంతి, భద్రతలకు ప్రమాదకరమని శాంతి భద్రతల సమస్యలు తలెత్తే అవకాశం కలదు అని ఎస్ఐ తెలిపారు. ఇరువర్గాలను రెచ్చగొట్టే విధంగా, రెండు వర్గాల మధ్య విభేదాలు తలెత్తే విధంగా లేదా ఒక వ్యక్తిని, ఒక వర్గాన్ని రెచ్చగొట్టే విధంగా లేదా ఒక వ్యక్తిని, ఒక వర్గాన్ని కించపరిచే విధంగా సోషల్ మీడియాలో ప్రచారం చేసే సమాచారం నిజమా కాదా అని ధృవీకరించకుండా పంచుకోవడం, ఇతరులను ప్రేరేపించే వ్యాఖ్యలు చేయడం, ఘర్షణలకు కారణమయ్యే వీడియోలు, ఫోటోలు పోస్ట్ చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. అందరూ సోషల్ మీడియాను బాధ్యతగా ఉపయోగించాలని, ఏవైనా ప్రేరేపించే పోస్టులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాజంలో శాంతి, సహనం పాటిస్తూ ఒకరికొకరు గౌరవ విస్తూ ప్రవర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్ ఐ రమేష్ స్పష్టం చేశారు.

## పోరుమల్ల గ్రామంలో యువకుడు ఆత్మహత్య

మేడిపల్లి, ప్రభాతవార్త :



మేడిపల్లి మండలంలోని పోరుమల్ల గ్రామానికి చెందిన చిట్యాల రోహిత్ అన యువకుడు గురువారం గ్రామ శివారులోని చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్తులు వివరాల ప్రకారం రోహిత్ హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తూ వచ్చిన ఒత్తిడులు ఆయన మనస్తాపానికి కారణమై ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రోహిత్ మృతికి కారణాలు ఇంకా తెలియ రాలేదు. రోహిత్ మృతితో గ్రామంలో విషాయ ఛాయలు అలుముకున్నాయి. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్టు ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## వరి కోత సమయంలో హార్వెస్టర్‌లో చెలరేగిన మంటలు ఐదు లక్షల ఆస్తి నష్టం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలో సాయిబాబా గుడి వెనకాల సాయంత్రం పూట మంథని అఖిల్ పొలంలో హార్వెస్టర్ తో వరి కోస్తుండగా మిషన్ లో ఫీజ్ బాక్స్ నుండి ఒకసారిగా మంటలు చెలరేగి డంతో వెంటనే డ్రైవర్ కిందికి దూకి అగ్ని మపక కేంద్రానికి సమాచారం అందించగా వెంటనే స్పందిం చిన అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. ఈ ప్రమాదంలో ఐదు లక్షల వరకు నష్టం జరిగిందని హార్వెస్టర్ యజమాని ఆరె తిరుపతి తెలిపాడు. అగ్నిమాపక సిబ్బంది ఎస్ ఎఫ్ ఏ కృష్ణ కాంత్, ఏ ఎల్ ఎఫ్ ఎఫ్ బి వెంకటేశ్వర్లు, ఆపరేటర్స్ ఏ మల్లేశం,బీ ప్రణయ్ కుమార్, ఫైర్ ఫైటర్స్ జి.భాస్కర్,ఎం రాజేందర్,వీ గంగేష్ పాల్గొన్నారు

## ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణకు ఏర్పాటు చేయండి

**పెద్దపల్లి ఎమ్మెల్యే,**

**మున్సిపల్ కమిషనర్‌లకు వినతి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మరాఠ సింహం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణకు ఏర్పాటు చేయాలని పెద్దపల్లి ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ స్థాపన కమిటీ, బిజెపి నాయకులు విజ్ఞప్తి చేశారు. గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుకు, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్‌కు వారు వినతి పత్రాన్ని అందజేశారు. మత సామరస్యాలకు అతీతంగా భారతీయులనంతా ఒకే తాటికి తెచ్చిన వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని, అలాంటి మహావీరుని విగ్రహాన్ని పెద్దపల్లి పట్టణంలో పెట్టడం ద్వారా నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని మంచి మార్గంలో నడవడం జరుగుతుందని అన్నారు. ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణకు తగు ఏర్పాట్లు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శిలారపు పర్వతాలు, తంగెడ రాజేశ్వర రావు, పోల్సాని సంపత్ రావు, వేల్పుల రమేష్, పెంజర్ల రాకేష్, మేకల శ్రీనివాస్, వొల్లే తిరుపతి, కావేటి రాజగోపాల్, ఈర్ల శంకర్, ఎర్రోళ్ల శ్రీకాంత్, వేల్పుల రాజన్న పటేల్, ఉప్పు కిరణ్, మహంత కృష్ణ, గుడ్ల సతీష్, ముంజ రాజేంద్రప్రసాద్, పడాల శ్రీనివాస్, గడాసి సతీష్ ,శిలారపు మహేష్, బండి రాజశేఖర్, కుక్క అంజి, ఆనంద్ రావు, సంపత్ చారి, మొసంపల్లి శ్రీధర్ తదితరులున్నారు.

## అందెశ్రీ సంతాప సభ వాయిదా

మంథని ప్రభాతవార్త:



ఈనెల 22న మంథనిలో నిర్వహించనున్న అందెశ్రీ సంస్మరణ సభ వాయిదా వేసినట్లు నిర్వాహకులు ప్రముఖ న్యాయవాది రఘోత్తం రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావలసిన ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ కాసిం పర్యటన అనివార్య కారణాల వల్ల రద్దయినందున సంస్మరణ సభ వాయిదా వేసినట్లు ఆయన పేర్కొన్నారు మరో తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలు సజావుగా నడపాలి

**అదనపు కలెక్టర్ వేణు**

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వేణు తహసీల్దార్ ధీరజ్ కుమార్ తో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈసందర్భంగా బుధవారం జరిగిన ధాన్యం కొనుగోళ్లలో తూకంలో మోసానికి పాల్పడుతున్నారనే సమాచారంపై అధికారులను స్థానిక రైతులను కొనుగోలు కేంద్రం నిర్వాహకులను విచారించారు నిబంధనల మేరకు రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా కొనుగోళ్లు చేపట్టాలని ఆదేశించారు ధాన్యం కొనుగోలులో అవకతవకలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదు ఉన్న నిర్వాహకులను తొలగించాలని అలాగే తూకం వేసే ఎలక్ట్రానిక్ యంత్రాన్ని తూనికలు, కొలతలశాఖ అధికారులచే తనిఖీ చేసి తదుపరి చర్యలు తీసుకోవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం సంపత్, ఆర్ ఐ గౌతమ్, సీసీ శ్రీనివాస్ రైతులు తదితరులున్నారు.

# ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేయాలి

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

### మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్

పెగడపల్లి, ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోలను త్వరగా పూర్తిచేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ నిర్వాహకులకు సూచించారు. మండలంలోని రాజారాం పల్లి లో ఐకెపి ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ రాములు గౌడ్ గురువారం పరిశీలించారు. వరి ధాన్యం తూకం త్వరగా వేసి, సెంటర్‌కు వచ్చిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు. రంగు మారిన తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఎలాంటి అయోమయానికి గురి కావద్దన్నారు. సన్నరకం వరి ధాన్యం కూడా ప్రభుత్వమే సేకరిస్తుందని వివరించారు గత ప్రభుత్వంలో లాగా కాకుండా తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు



చేసిన మూడు రోజుల లోపే రైతు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి, ఏపీఎం రవి వర్మ, డైరెక్టర్ చాట్ల విజయభాస్కర్ ,సెంటర్ నిర్వాహకులు లత, నాయకులు సంపత్ కుమార్, మంద శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు నిప్పంటుకుని వృద్ధురాలు మృతి

మల్యాల, ప్రభాత వార్త



మల్యాల మండలం పోతార ౨ గ్రామానికి చెందిన పున్న లచ్చవ్వ(59) అనే మహిళ తన తల్లితో కలిసి ఆమె తమ్ముడు రాములు ఇంటి వద్ద నివాసముంటుండగా, ఈనెల 18న సాయంత్రం లచ్చవ్వ ఇంటి బయట గడ్డిని కాలుస్తుండగా, ప్రమాదవశాత్తు నిప్పులు ఆమె చీరకు అంటుకోగా, ఈ సంఘటనలో నిప్పు మంటలు పెరిగి ఆమె తీవ్రంగా గాయపడగా, చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, కాలిన గాయాలతో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి చనిపోయినట్లు, ఆమె సోదరుడు రాములు ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు,

## కొండగట్టు వద్ద కారు ఢీకొని ఇద్దరు విద్యార్థులకు గాయాలు

మల్యాల, ప్రభాతవార్త



కరీంనగర్ జగిత్యాల ప్రధాన మార్గంలోని కొండగట్టు మారుతి టౌన్ షిప్ సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కాలేజీ విద్యార్థులు గాయపడ్డారు, కోరుట్ల పట్టణానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు మణికంఠ (20) మకరంత్ (18) లు కరీంనగర్ కాలేజీకి వెళ్లి తిరిగి బైక్ పై వస్తుండగా, కొండగట్టు సమీపంలో కరీంనగర్ వైపు వెళ్తున్న కారు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో బైక్ నడుపుతున్న మణికంఠ కు కాలు విరిగి తీవ్ర గాయాలు కాగా, మకరంత్ కు స్వల్పంగా గాయాలయ్యాయి, సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ ఈఎంటి జ్యోతి, పైలట్ శ్రీనివాసు సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని వారిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, మల్యాల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు,

## వాసవి మాతకు పూజలు నిర్వహించిన అడువాల జ్యోతి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.

జగిత్యాల పట్టణంలో ని అంగడి బజార్ ప్రాంతంలో అన్నపూర్ణ అన్నప్రసాద సేవా సమితి జగిత్యాల ఆధ్వర్యంలో ప్రతినెల అమావాస్య రోజున అన్నప్రసాద కార్యక్రమంలో భాగంగా గురువారం వాసవి మాతకు ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాద చేశారు ఈ కార్యక్రమంలో జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రారంభమైన అన్నదాన కార్యక్రమం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



పట్టణంలోని కరీంనగర్ రోడ్‌లో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతి సంవత్స రంలాగానే ఈ ఈ సంవత్సరం నవంబర్ 20వ తేదీన జగిత్యాల పట్టణ అయ్యప్ప ఆలయంలో అన్నదాన కార్యక్రమం స్వాముల కొరకు ప్రారంభించబడింది ఈ గురువారం నుండి జనవరి 1 వరకు ముగిస్తుంది ప్రతి సం వత్సరం మొదటి రోజు దాతగా పెద్దలు కోటగిరి గంగన్న అనురాధ దంపతులు చేతుల మీదుగా నిర్మించబడుతుంది ఇట్టి కార్యక్రమంలో ఆలయ ట్రస్టీలు బండారి లక్షీ ్మనారాయణ మానాల కిషన్ నీలం దశరథ రెడ్డి మారకైలాసం పల్లెర్ల రాజు రవీందర్రావు డిటి సతీష్ పులుసు శ్రీనివాసరావు గారెలు స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి నా ధ్యేయం

### ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల రూరల్ మండలం రూరల్‌జాబితాపూర్ గ్రామంలో గురువారం రోజున ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 18 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక నిధులు జగిత్యాల నియోజకవర్గానికి కు మంజూరు చేయటం జరిగిందని ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 11.50 కోట్లు జగిత్యాల కు మంజూరు అయ్యాయని గ్రామంలో కాన్ చెరువుకు తుమ్ పెట్టి రైతు సాగు నీటి సమస్య పరిష్కారానికి కృషి చేయటం జరిగిందన్నారు,జాబితా పూర్ గ్రామంలో కోట్ల నిధులతో గోదాం నిర్మాణం కొనసాగుతుందని గోదాం ఏర్పాటు వల్ల ధాన్యం నిల్వ చేసుకోవచ్చు,తద్వారా బ్యాంకు లోన్ తీసుకునే అవకాశం ఉందని,డిమాండ్ తగ్గట్లు నిల్వ చేసిన పంట ఉత్పత్తులు అమ్మి రైతులు లాభం పొందవచ్చు అన్నారు.గ్రామంలో అన్ని కుల సంఘాలకు నిధులు మంజూరు చేయటం జరిగింది.కాటమయ్య కిట్ల తో కల్లు గీత కార్మికులకు భద్రత ఉందన్నారు.గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి నిధులు మంజూరు చేయటం జరిగింది అని పాఠశాల కు ప్రహారీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తా అన్నారు.ఉచిత కరెంట్,సన్న బియ్యం పంపిణీ,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని గ్రామంలో దాదాపు 50 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు 22 మందికి లక్ష చొప్పున వారి ఖాతాల్లో జమ కూడా అయ్యాయన్నారు.అభివృద్ధి కోసం అందరితో కలిసి పనిచేస్తా అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ముస్కు ఎల్లారెడ్డి, పెండెం నాగలక్ష్మి రాములు ఎంపీడీవో రమాదేవి, డి ఈ మిలింద్, ఎంపి ఓ రవి బాబు ,ఏ ఈ రాజమల్లయ్య, మాజీ సర్పంచ్ అంకం సతీష్,సీనియర్ నాయకులు బాల ముకుందం నక్కల రవీందర్ రెడ్డి,హరి కిషన్ రావు,రాజ గౌడ్,నరేష్, తిరుపతి,గంగారం,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త



## నేడు మండలంలో ఎంపీ పర్యటన

గొల్లపల్లి, ప్రభాతవార్త :



పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ నేడు ధర్మపురి నియోజకవర్గంలోని గొల్లపల్లి మండలం లోని చిల్వాకోడూర్, రాఘవపట్నం ,ధర్మారం మండల కేంద్రం లో నేడు పర్యటించున్నారు. విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలం లోని చిల్వాకోడూరు లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బెంచిల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు .అనంతరం రాఘవపట్నంలోని గుండు ఆంజనేయస్వామి ఆలయంలో స్వామి వారిని దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకుంటారు.అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ధర్మారం మాజీ మార్కెట్ చైర్మన్ నారా ప్రభాకర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని ఎంపీ కార్యాలయం వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## అవాంఛనీయ సంఘటనకు పాల్పడితే చర్యలు తీసుకుంటాం : ఎస్సై మహేష్

ధర్మపురి,ప్రభాతవార్త



ఇకనుండి ఎవరైనా అవాంఛనీయ సంఘటనకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ధర్మపురి ఎస్సై మహేష్ రౌడీ షీటర్లను హెచ్చరించారు. ధర్మపురి మండలానికి చెందిన కొందరు అనుమానితులతో పాటు రౌడీ షీటర్లకు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తన కలిగి ఉండాలని, చట్టానికి విరుద్ధంగా ఏదైనా కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఎవరేం పని చేసినా పోలీసులు గమనిస్తారని, నేరాలకు పాల్పడితే శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఎన్ఎఫ్‌బిఎస్ పథకాన్ని వినియోగించుకోవాలి

### సెర్ఫ్ సహాయ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవివర్మ

గొల్లపల్లి, ప్రభాతవార్త :

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఆర్థిక భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎన్.ఎఫ్.బి.ఎస్ (జాతీయ కుటుంబ ప్రయోజన) పథకాన్ని వినియోగించుకోవాలని గొల్లపల్లి డి ఆర్ డి ఏ సెర్ఫ్ సహాయ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవివర్మ అన్నారు.దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబ పెద్ద ప్రధాన ఆదాయ సంపాదకుడు 1859 సంవత్సరాల మధ్య వ్యక్తి మరణించినట్లయితే వారి కుటుంబ సభ్యులకు రూ.20,000 ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు.ఒకటి ఏప్రిల్ 2017 తర్వాత చనిపోయిన వారు మాత్రమే అర్హులన్నారు.కుటుంబం తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలన్నారు.ప్రాథమిక విచారణ అనంతరం కుటుంబంలో జీవించి ఉన్న సభ్యునికి కుటుంబ ప్రయోజనం చెల్లించబడుతుందన్నారు. సంబంధిత పత్రాలతో మండల కేంద్రంలోని సెర్ఫ్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### సెర్ఫ్ సహాయ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవివర్మ

**పెగడపల్లి, ప్రభాతవార్త :** జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెగడపల్లి సెర్ఫ్ ఏపీఎం రవివర్మ కోరారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న, తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబ పెద్ద 18 59 సంవత్సరాల మధ్య వ్యక్తి మరణించినట్లయితే వారి కుటుంబ సభ్యులకు రూ.20 వేలు ఆర్థిక సహాయం కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఏప్రిల్ 2017 సంవత్సరం తర్వాత మరణించిన వారు అర్హులన్నారు. సంబంధిత పత్రాలతో సెర్ఫ్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

# అధికారులు సమన్వయంతో పని చేసి అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, ప్రభాతవా







జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి జరుగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. వేములవాడ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్, రహదారులు, భవనాలు, పంచాయితీ రాజ్, గృహనిర్మాణ, మిషన్ భగీరథ, తదితర శాఖల అధికారులతో వేములవాడ మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో లో ఓల్టేజ్ సమస్య పరిష్కారానికి, సరఫరాలో ఇబ్బందులు దూరం చేసేందుకు వేములవాడ నియోజకవర్గానికి 220/11, 133/11 ఒక్కొకటి 33/11 (11) సబ్ స్టేషన్లు మంజూరు అయ్యాయని విప్ వెల్లడించారు. ఆయా సబ్ స్టేషన్ల పురోగతి పై ఆరా తీశారు. రైతు విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి 50 ఎకరాల భూమి గుర్తించాలని, తాత్కాలిక భవనం కేటాయించాలని సూచించారు. ఈ భవనాలను సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభిస్తారని తెలిపారు. పంచాయతీరాజ్ ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద మంజూరైన పనుల నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీశారు. 10 కోట్ల రూపాయలు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేయడం జరిగిందని, సామాజిక భవనాలు, తదితర వాటికి ఈ నిధులను కేటాయించడం జరిగిందని వివరించారు. 15 కోట్ల రూపాయలను పంచాయితీ రాజ్ శాఖ ద్వారా మంజూరు చేయించి, పనుల జాతర కార్యక్రమం చేపట్టడం జరిగింది. పనుల జాతరలో భాగంగా గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, మొదలైన నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన పనుల పురోగతిపై ఆరా తీశారు. బీటీ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణాల పనులు ప్రారంభం కాకుండా ఉన్న వాటిని యుద్ధప్రాతిపదికన చేపట్టాలని రహదారి నిర్మించే ప్రదేశాల్లో వేసిన విద్యుత్ స్తంభాలను తొలగించి, రహదారులు నిర్మించాలని ఆదేశించారు. సమస్యలు ఉంటే సంబంధిత శాఖల అధికారులు జాప్యం చేయకుండా క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని సూచించారు. మూలవాగు వంతెనకు 2015 లో శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించకుండా ఉంచారని, ఈ మధ్య తిరిగి శంకుస్థాపన చేసుకున్నామని వివరించారు. వంతెన నిర్మాణం కోసం 6 కోట్ల 90 లక్షల రూపాయలు భూసేకరణ కోసం కేటాయించడం జరిగిందని, అవసరమైన భూసేకరణ చేసి, పనులు ప్రారంభించి, పనులు వేగవంతం చేయాలని, వచ్చే వర్షాకాలంలో లోగా వంతెన నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గోదావరి తీరాన అనంత దీపోత్సవం

### తరలివచ్చిన భక్తులు

ధర్మపురి, ప్రభాతవార్త





కార్తీకమాసం చివరి రోజు సందర్భంగా ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గోదావరి నది తీరం వద్ద అనంత దీపోత్సవ కార్యక్రమాన్ని గురువారం రాత్రి వైభవంగా నిర్వహించారు. మొదటగా దేవస్థానం నుండి అర్చకులు అధికారులు వివిధ గ్రూపులకు చెందిన మహిళ భక్తులు హరినామ సంకీర్తనలతో, మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా గోదావరి తీరం వరకు వెళ్లారు. తీరం వద్ద గోదావరి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు గోదావరి మెట్లపై ఏర్పాటు చేసిన దీపాలను భక్తులందరూ వెలిగించడంతో నది తీరమంతా కాంతివంతంగా మారింది. అలాగే భక్తులు దొప్ప దీపాలను నదిలో వదిలారు. చివరగా గోదావరి నదికి హారతి కార్యక్రమాన్ని నిర్వహించగా, స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ యువ శ్రీనివాస్, స్థానిక సీఐ రాం నర్సింహారెడ్డి , పాలకమండలి సభ్యులు , దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో మిమ్మల్ని గెలిపించుకుంటా..

### నియోజకవర్గ ప్రజలు నన్ను గుండెల్లో పెట్టుకుని చుసుకుంటారు

## రాష్ట్ర మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

అత్యధికంగా వార్డు మెంబర్స్, సర్పంచులను, జెడ్పిటిసిలను, ఎంపిటిసిలను ఎంపిపిలను, జెడ్పి చైర్మన్‌లను కష్టపడి గెలిపించుకుంటానని, హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు నన్ను ఇప్పటికి హక్కున చేర్చుకుంటారని రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నన్ను 25ఏళ్లు గుండెల్లో పెట్టుకున్న హుజురాబాద్ గడ్డ ప్రజలను ఎలా మర్చిపోతానని, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు ప్రజలతో ప్రత్యేక్ష సంబందాలు కల్గి ఉంటారని, వారికి ఉన్నంత అవగాహన మాకు సైతం ఉండదని, ఈ సారి జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. రెండు మున్సిపాలిటీలలో బూత్ పటిష్టం చేసుకుని సమిష్టిగా గెలిపించుకుంటామని, 107 గ్రామపంచాయితీలలో మెజారిటీ గెలిచే సత్తా మాకే ఉందన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎలా కష్టపడ్డానో.. ఈ సారి అంతకుమించి కష్టపడి నా వారిని గెలిపించుకుంటానని, నాయకులు, కార్యకర్తలతో స్ట్రాటజీ మీటింగ్ పెట్టుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేసారు. నేను ఇక్కడికి వచ్చాక గత 20 ఏళ్లలో జెడ్పిటిసి, ఎంపిపి, మున్సిపల్ చైర్మన్‌లు ఓడిందేలేదన్నారు. సుమారు 80శాతం సర్పంచులు మావేనని, ప్రతి ఎన్నికల్లో భారీ మెజార్టీ గెలిపించుకున్నానన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన ఒక సంవత్సరం ఏం చేసారు అని అని ధర్నా చేసారు. ఇప్పుడు కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్యే గెలిచి రెండేళ్లు అవుతుంది ఏం చేసారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. నేను మీడియాను, సోషల్ మీడియాను నమ్ముకున్న వాడిని కాదని, ప్రజల ధర్మాన్ని, నమ్మకాన్ని, పనిని నమ్ముకున్న వాణినని, నేను బిజెపి ఎమ్మెల్యేగా ఉండి తట్టేడు మట్టి తీయలేదని అంటున్నారు.. మరి మీరు వంద స్పీడ్‌లో తిరుగుతున్న నాలుగు లైన్ల రోడ్లు ఎవరు వేసారు..? కంటిరెప్పపాటు కరెంటు పోకుండా ఉండే సబ్ స్టేషన్లు ఎవరు కట్టించారు..? ఎప్పుడు జలకళ ఉండేలా చెక్‌డ్యామ్‌లు నిర్మించింది ఎవరు..? కమలాపూర్ రోడ్‌లో ఎడ్యుకేషన్ హబ్ తయారు చేసింది ఎవరు..? ఇవన్ని నియోజకవర్గ ప్రజలకు తెలుసు దొంగ ముఖాలకు అర్థంకావని ఆయన తేగేసి చెప్పారు. అబద్దాలు నమ్ముకుని బ్రతికే వారు.. వారికి ప్రజలే బుద్ది చెప్తారని ఆయన అన్నారు. ఇది ఇలా ఉండగా నియోజకవర్గ కేంద్రంలో రైతుల పంటలు చేతికి వచ్చాయి కానీ.. కాంటాలు లేక మిల్లుల్లో రోజుల తరబడి దాన్యం దింపుకోకుండా ఇబ్బంది పెడుతున్నారని, క్వింటాల్ కి 8కిలోల తరుగు తీస్తున్నారు. అరుగాలం కస్టపడితే ఈ దోపిడి ఎంటని రైతుల ఆగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం గురికాకతప్పదని ఎంపి ఈటల అన్నారు. మీరు సన్నవడ్లకు ఐదువందల వడ్లకు 500 బోనస్ ఇస్తానన్నారు. ఇలా ఉందరికి అందలేదని, ఈసారి అయిన ప్రతి రైతులకు అందించాలన్నారు. రెండు లక్షల రుణమాఫీ సైతం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. నష్టపోయిన రైతులకు సకాలంలో ఆదుకుని, ఎకరాకు 10వేల చొప్పున అందించాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బోడిగ శోభ, బిజెపి కన్వీనర్ మాత గౌతం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, జమ్మికుంట మాజ మున్సిపల్ మాజ చైర్మన్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట బిజెపి సీనియర్ నాయకులు జీడి మల్లేష్, ఎర్రంరాజు సురేందర్‌రాజు, డాక్టర్ శ్రీరాం శ్యాం, జిల్లా మహిళా మోర్చా జిల్లా అధికార ప్రతినిధి కంకణాల రమారెడినడ, చొప్పరి వేణు, దేవికలతో పాటు పలువురు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఓటర్ జాబితా తయారీ పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు తొందరలో నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించిందని, సజావుగా ఎన్నికల జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. 3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహించాలనుకుంటే, ప్రతి ఫేజ్ లో ఏ మండలాల్లో ఎన్నికలు జరగాలో జిల్లా వారీగా ప్రణాళిక అందించాలని అన్నారు. పాత పద్ధతిలో రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుందని అన్నారు. సెప్టెంబర్ 2న విడుదల చేసిన పంచాయతీ తుది ఓటర్ జాబితా సంబంధించి ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించి నవంబర్ 22 లోపు పరిష్కరించాలని అన్నారు. నవంబర్ 23న ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఫోటోలతో కూడిన ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి కావాలని అన్నారు. రాష్ట్ర డి.జి.పి. బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎస్పీలకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రేవంత్, సంబంధిత జిల్లా అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ నిర్భర్ పథక లక్ష్యసాధనకు కృషి చేయాలి

### అదనపు కలెక్టర్ రాజా గౌడ్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ఆత్మనిర్బార్ పథక లక్ష్యసాధనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ రాజా గౌడ్ పేర్కొన్నారు. జిల్లా స్థాయి కమిటీ సమావేశము స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్లో నిర్వహించడం జరిగింది. మున్సిపల్ కమిషనర్లు, బ్యాంకు మేనేజర్లు సెన్సెస్ టౌన్స్ సంబంధించిన కోరుట్ల, మెట్పల్లి, జగిత్యాల్ అర్బన్ ఎంపీడీవోలు కృషి చేయాలని తద్వారా పట్టణాలలోని వీధి వ్యాపారులు వారి యొక్క వ్యాపార అభివృద్ధికై బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం పొందుటకు తగు చర్యలు గైకొనాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డి ఎస్ పి వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్లు రవీందర్, మోహన్, శ్రీనివాసరావు, మనోహర్, కోరుట్ల మెట్పల్లి జగిత్యాల అర్బన్ ఎంపీడీవోలు రామకృష్ణ, సురేష్, విజయలక్ష్మి ,, మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ కుమార్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ మేనేజర్ శశిధర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు ప్రతినిధి ధీరజ్ మెప్మా డి ఎం సి సునీత టీఎంసీలు రజిత, శ్రీరామ్, శివకుమార్, సి ఓ లు రాధ, శరణ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడే యువజన ఉత్సవాలు

కరీంనగర్ స్పోర్ట్స్,ప్రభాతవార్త:

జిల్లా యువజన,క్రీడా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా స్థాయి యువజన ఉత్సవాల పోటీలు - 2026 కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో గురువారం పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లోని 15-29 సంవత్సరముల మధ్య వయస్సు కలిగిన యువత, విద్యార్థిని, విద్యార్థులు లోని కళానైపుణ్యాలను, సాహిత్య పాటవాలను వెలికి తీసి ప్రోత్సహించుటకు పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్కృతి సాంప్రదాయాలను, పరిరక్షి ంచుటకు 7 అంశాలలో యువత, విద్యార్థిని, విద్యార్థులు కు జిల్లా స్థాయి యువజన ఉత్సవాల పోటీలు, సైన్స్ మేలా జరుగనున్నట్లు వివరించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు, అక్కడ ప్రథమ స్థాయిలో నిలిచిన వారిని జాతీయ స్థాయి యువజన ఉత్సవాలకు ఎంపిక చేసి పంపించడం జరుగుతుందని తెలిపారు.

## మోడీ కానుకగా సైకిళ్ల పంపిణీ... తిప్పర్తి నికేష్

ప్రభాతవార్త, తిమ్మాపూర్

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నీకేష్ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాల



ఆవరణలో గురువారం విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మోదీ కానుక ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. పేదరిక విద్యార్థిగా ప్రస్థానం ప్రారంభించిన సంజయ్‌కుమార్ కేంద్రమంత్రి స్థాయికి ఎదగడాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో 20వేల సైకిళ్లను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, సీనియర్ నాయకులు ఏలేటి చంద్రారెడ్డి, గుండ్రెడ్డి మల్లారెడ్డి, విలాసారం రామచంద్రం, అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, నాయకులు పుల్లెల రాము, బద్దం అనంతరెడ్డి, పుల్లెల జగన్ మోహన్, అటికేం రామచంద్రం, భూమాడీ సురేందర్ రెడ్డి, కొలుపుల వేణు, నరసింహారెడ్డి, కాంతాళ రాజిరెడ్డి, వినయ్, జాలి శ్రీనివాస్ రెడ్డి, కాంతాల మధుకర్ రెడ్డి, విలాసారం రాయమల్లు, రంగనవేని కుమార్, రాజకుమార్, గూడూరి జగన్, సత్యనారాయణ, బొమ్మ కంటి శీను గూడూరి లక్ష్మీ మ్రరాజం, కొలుపుల అనిల్ గ్రామస్తులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ పరామర్శ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన రామంచ పోచయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి గురువారం పరామర్శించారు అనంతరం ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో ఉప్పులేటి తిరుపతి, పార్నంధి పోశమల్లు,బూడిద కిషోర్,అనగోనీ సంపత్, పార్నంది స్వామీ, బోయినీ శ్రీకాంత్,నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# పోలీసులపై పెరిగిన భరోసా..

### డయల్ 100 అద్భుత విజయం!..
### 10 నెలల్లో 43 వేల మందికి తక్షణ సాయం
### నేరాల నియంత్రణలో 'బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్' భేష్
### కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

"ఆపదొస్తే 100కి కాల్ చేయండి.. పోలీసులు క్షణాల్లో మీ ముందుంటారు.." అనే నినాదం కరీంనగర్ కమీషనరేటులో వందశాతం అమలవుతోంది. ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం రెట్టింపయ్యింది. ఏ చిన్న సమస్య వచ్చినా, అర్ధరాత్రి ఆపద వచ్చినా ఖిడయల్ 100ఖి ఆపద్బాంధవుడిలా మారుతోంది. జిల్లా పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ, బ్లూ కోల్ట్స్ సిబ్బంది అంకితభావం వెరసి.. గడిచిన 10 నెలల్లో ఏకంగా 43,105 మంది బాధితులకు పోలీసులు అండగా నిలిచారు. ఇది కేవలం సంఖ్య మాత్రమే కాదు.. 43 వేల సార్లు పోలీసులు ప్రజల చెంతకు చేరి వారికి భరోసా కల్పించిన వైనం.





**సమస్య చిన్నదైనా.. తక్షణం స్పందన :**

గతంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితుల నుండి, నేడు ఫోన్ చేస్తే చాలు పోలీసులు ఇంటి ముందే వాలతున్నారంటే ఖిడయల్ 100ఖి ఎంత విజయవంతమైందో అర్థం చేసుకోవచ్చు. .. మొత్తం కాల్స్‌లో అత్యధికంగా 22,830 కాల్స్ చిన్న చిన్న తగాదాలు, న్యూసెన్స్ వంటి వాటికి సంబంధించినవే ఉన్నాయి. దీన్ని బట్టి గొడవ పెద్దది కాకముందే పోలీసులు జోక్యం చేసుకుని, కౌన్సిలింగ్ ఇచ్చి శాంతిభద్రతలను కాపాడుతున్నారని స్పష్టమవుతోంది. మహిళల్లో వెల్లువెత్తిన ధైర్యం:మహిళా భద్రత విషయంలో జిల్లా పోలీసులు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఒకప్పుడు వేధింపులను మౌనంగా భరించే మహిళలు, ఇప్పుడు ధైర్యంగా డయల్ 100ని ఆశ్రయిస్తున్నారు. గత పది నెలల్లో 5,641 మంది మహిళలు తమ సమస్యలను పోలీసుల దృష్టికి తెచ్చారు.

**పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత సేవలు:**

అర్బన్ ప్రాంతాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ డయల్ 100 సేవలు విస్తృతం అయ్యాయి. అత్యధిక జనసాంద్రత కలిగిన కరీంనగర్ టూ టౌన్ (5,176 కాల్స్), కరీంనగర్ వన్ టౌన్ (5,006 కాల్స్) పరిధిలో పోలీసులు రికార్డు స్థాయిలో సేవలు అందించారు. కరీంనగర్ నగర శివార్ల పరిధిగాగల కొత్తపల్లి (3,803), కరీంనగర్ రూరల్ (3,486) స్టేషన్ల పరిధిలోనూ ప్రజలు పోలీసు సేవలను విస్తృతంగా వినియోగించుకుంటున్నారు.

**ప్రాణదాతలుగా పోలీసులు:**

కేవలం నేరాలే కాదు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు కూడా ప్రజలు అంబులెన్స్ కంటే ముందు 100కే కాల్ చేస్తున్నారు. ఇలా 2,288 రోడ్డు ప్రమాద ఘటనల్లో పోలీసులు క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించి ఎంతోమంది ప్రాణాలను కాపాడారు. అలాగే 561 ఆత్మహత్యాయత్న ఘటనల్లో సమయానికి స్పందించి నిండు ప్రాణాలను నిలబెట్టారు.మొత్తంగా చూస్తే.. కరీంనగర్ జిల్లాలో ఖిడయల్ 100ఖి అనేది కేవలం ఒక నంబర్ కాదు, అది ప్రజల రక్షణ కవచం అని ఈ గణాంకాలు ఘంటాపథంగా చెబుతున్నాయి.అందులో భాగంగా కొత్తపల్లి మండలం బావుపేటలో కుటుంబ గొడవలతో వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యకు యత్నించిన సన్నీ (దయాసాగర్) అనే యువకుడిని కానిస్టేబుల్ విజయరావు రక్షి ంచారు. గత జూన్ నెలలో 01వ తేదీన ఆదివారం డయల్ 100 సమాచారం అందగానే ఘటనా స్థలానికి చేరుకున్న కానిస్టేబుల్, యువకుడికి కౌన్సిలింగ్ ఇచ్చి, కుటుంబ సభ్యులతో మాట్లాడి సమస్యను పరిష్కరించి అతన్ని సురక్షి తంగా కిందకు దించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ విజయరావును అధికారులు అభినందించారు.. కుటుంబ సమస్యలతో శనివారం అర్ధరాత్రి ఎల్ఎండీ డ్యామ్ వద్ద ఆత్మహత్యకు యత్నించిన వేల్పుల సంపత్ (39) అనే వ్యక్తిని బ్లూ కోల్ట్స్ హోంగార్డు మామిడిపల్లి శ్రీనివాస్ సమయస్ఫూర్తితో కాపాడారు. బాధితుడికి కౌన్సెలింగ్ ఇచ్చి సురక్షి తంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు.

**ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ శ్రీనివాస్ ను సీపీ గౌష్ ఆలం అభినందించారు...**

**ఆపదలో వినియోగించుకోవాలి....**

సిపి గౌస్ ఆలంన్యూసెన్స్ కాల్స్ ఎక్కువగా రావడం ఆందోళనకరం, "డయల్100" సేవలు ప్రజల అత్యవసర సమస్యలను పరిష్కరించేందుకు అత్యంత కీలకమైనది. అయితే, మొత్తం 43,105 కాల్స్‌లో, 22,830 కాల్స్ న్యూసెన్స్, పునరావృత కాల్స్‌గా నమోదవడం పోలీసు విభాగానికి భారంగా మారుతోంది. ఈ కాల్స్ వల్ల నిజమైన అత్యవసర ఫిర్యాదులపై స్పందనలో ఆలస్యం ఏర్పడే అవకాశం ఉందని సీపీ తెలిపారు. "డయల్ 100" సేవలను అవసరం ఉన్నప్పుడు మాత్రమే వినియోగించు కోవాలని సీపీ గౌష్ ఆలం కోరారు.



## ఎస్జిఎఫ్ రెజ్లింగ్ పోటీలకు విశేష స్పందహాజరైన 130 మంది క్రీడాకారులు

కరీంనగర్ స్పోర్ట్స్,ప్రభాతవార్త:

జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య (ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి అండర్ 14,అండర్ 17 రెజ్లింగ్ పోటీలకు విశేష స్పందన లభించింది. జిల్లా కేంద్రంలోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీలకు ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 100 మంది బాలురు, 30 మంది బాలికలు హాజరయ్యారు.ఈ పోటీలను జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శి బాషబోయిన వేణుగోపాల్, కరీంనగర్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎండి కరీం లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో రెజ్లింగ్ క్రీడకు మంచి ఆదరణ ఉందన్నారు. జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో విశేష ప్రతిభ చాటి విజేతలుగా నిలిచేందుకు కృషి చేయాలన్నారు. గతంలో జిల్లా క్రీడాకారులు జాతీయస్థాయిలో పాల్గొని పతకాలు గెలిచి ప్రతిభ చాటారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని జిల్లా క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. రెజ్లింగ్ క్రీడతో శారీరకపటుత్వం,పోటీ తత్వం పెంపొందుతాయన్నారు. ఈ పోటీలలో ప్రథమ స్థానం సాధించిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక చేశారు. తెలంగాణ ఖోఖో అసోసియేషన్ రిఫరీస్ బోర్డ్ కన్వీనర్ వంగపల్లి సూర్యప్రకాష్, పోటీల కన్వీనర్ సత్యనారాయణ,మాజీ ఎస్.జి.ఎఫ్ కార్యదర్శి పోతన శ్రీనివాస్,వ్యాయామ ఉపాధ్యాయులు సఫియా,ఎన్. శ్యామల దేవి,రెజ్లింగ్ కోచ్ లు మాడగోని వంశీకృష్ణ, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

